


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 116, పేజీలు - 08

బుధవారం, అక్టోబర్ 1, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD


# అక్టోబర్ లో జూబ్లిహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్

- తుది ఓటర్ల జాబితా విడుదల
- 2,07,382 మంది పురుష ఓటర్లు, 1,91,593 మంది మహిళా ఓటర్లు
- నియోజకవర్గంలో 25 మంది థర్డ్ జెండర్ ఓటర్లు
- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 95 మంది విదేశీ ఓటర్లు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను మంగళవారం ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ జా బితాలో 3,98,982 మంది ఓటర్లు ఉన్నారు, ఇందులో 2,07,367 మంది పురుషులు, 1,91,590 మంది మహిళలు , 25 ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకారం, తుది ఓటర్ల జాబితాలో గత ఎన్నికల కన్నా 1.61 శాతం ఎక్కువ మంది ఓటర్లు నమోదయ్యాయి. ఈ జాబితాలో ఉన్న 3,98,982 ఓటర్లు మొత్తం 407 పోలింగ్ స్టేషన్లలో ఓటు హక్కు వినియోగిచుకుంటారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో సగటుగా 980 ఓటర్లు ఉన్నారు. ఓటర్లు తమ పేర్లు తుది ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో సరిచూసుకోవడానికి ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ లేదా వోటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జాబితాలో పేర్లను చేర్చడానికి లేదా తీసివేయడానికి ఫిర్యాదులు దాఖలు చేయడానికి, ఫారం-6 (పేరు చేర్చడానికి), ఫారం-8 (పేరు, చిరునామా మొదలైనవి సరిచేయడానికి) ఉపయోగించవచ్చని ఈసీ తెలిపింది. కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ నాలుగు, ఐదు తేదీల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేయనుంది. బీహార్ కు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నారు. అదే సమయంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ కూడా విడుదల చేస్తారు. బీహార్ లోనూ మంగళవారమే పూర్తి స్థాయి ఓటర్ల జాబితాను విడుదల చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేసి ఓటర్ల జాబితాను పూర్తిగా సంస్కరించారు.

2లో..

## బీహార్ లో తుది ఓటరు జాబితా విడుదల

- త్వరలోనే ఎన్నికల షెడ్యూల్




**పాట్నా (ప్రశ్న న్యూస్)** బిహార్‌లో అనేక వివాదాలకు నెలవుగా మారిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణను పూర్తి చేసిన ఎన్నికల సంఘం తుది ఓటరు జాబితాను ప్రకటించింది. ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ జాబితాపై వచ్చిన అన్ని అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని ఈ జాబితాను తయారు చేసినట్టు తెలిపింది. బిహార్‌లో ప్రధాన ఎన్నికల అధికారి తన సోషల్ మీడియాలో ఈ ప్రకటన చేశారు. ప్రజలు తమ పేర్లను అధికారిక వెబ్ సైట్ లో చూసుకోవచ్చని తెలిపారు.బిహార్ ఓటరు తుది జాబితా ప్రకటించడంతో వచ్చేవారం బిహార్ శాసనసభ ఎన్నికల షెడ్యూలును కూడా ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్టోబర్ చివరలో ఛట్ పండగ తర్వాత తొలిదశ ఎన్నికలు నిర్వహించనున్నట్టు సమాచారం. బిహార్ ఎన్నికలతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో జరగనున్న ఉప ఎన్నికల కోసం ఈసీ 470 మంది పరిశీలకుల్ని నియమించింది. వచ్చేనెల 3న సాధారణ, పోలీసు, వ్యయ పరిశీలకుల వివరాలపై ప్రకటన వెలువడుతుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

2లో..

## ఏపీలో యూనిట్ పెడితే సంపూర్ణ సహకారం

- ఎయిర్‌బస్ కంపెనీ బోర్డుకు లోకేష్ ప్రజెంటేషన్

- ఎయిర్‌బస్ బోర్డుతో ఢిల్లీలో మంత్రి నారా లోకేశ్ ఉన్నత స్థాయి సమావేశం
- ఏపీలో విమానాల తయారీ యూనిట్ ఏర్పాటుకు కీలక ప్రతిపాదన
- ప్రధాన యూనిట్‌తో పాటు అనుబంధ పరిశ్రమల క్లస్టర్ ఏర్పాటుపై చర్చ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** విమానాల తయారీ సంస్థ, ప్రపంచ ప్రఖ్యాత ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్ బస్ పెట్టుబడుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రయత్నిస్తోంది. ఢిల్లీ పర్యటనలో ఉన్న నారా లోకేష్ ఎయిర్ బస్ సంస్థ పూర్తిస్థాయి బోర్డుతో ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ భేటీలో ఎయిర్ బస్ ఛైర్మన్ రెనీ ఒబెర్మన్ తో పాటు ఎయిర్ బస్ ఇండియా, సౌత్ ఏషియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు. మేకిన్ ఇండియా, స్వదేశంలో తయారీ అవకాశాల అన్వేషణలో భాగంగా ఎయిర్ బస్ బోర్డ్ మొదటిసారి భారతదేశానికి రావడం జరిగింది. రాష్ట్రంలో ఎయిర్ బస్ ఆధారిత ప్రపంచస్థాయి ఏరోస్పేస్ మ్యానుఫాక్చరింగ్

2లో..

## రేవంత్ రెడ్డిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

- జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన క్రికెటర్
- తిలక్ వర్మను అభినందించి, సన్మానించిన ముఖ్యమంత్రి
- సీఎంకి క్రికెట్ బ్యాట్ బహూకరించిన తిలక్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను

2లో..

## మాది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

- సీఐఐ సదస్సులో పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు ఆహ్వానం



**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో నిర్వహించిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఆయన 'సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్' డాక్యుమెంటరీని ఆవిష్కరించి, రాష్ట్ర ఆర్థిక వృద్ధి, పెట్టుబడులు ఆకర్షించడం, క్వాంటం కంప్యూటింగ్ వంటి అధునాతన సాంకేతికతలపై పెట్టుబడుల అవకాశాలు వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం 8.25% వృద్ధిరేటు సాధించినట్లు పేర్కొన్నారు. "ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లో పలు పాలసీలు తీసుకువచ్చాం. సులభతర వాణిజ్యం నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ముందుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం" అని చెప్పారు. "ఇప్పటికే పలుమార్లు వివిధ దేశాల్లో పారిశ్రామికవేత్తలను కలిశాను. వారితో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నాం. రాష్ట్రాలను ప్రమోట్ చేసుకోవడానికి సీఐఐ శక్తిమంతమైన వేదిక. రాష్ట్రాల భాగస్వామ్యం లేకుండా భారత వృద్ధి సంపూర్ణం కాదు. రాష్ట్రాలు పెట్టుబడులను ఆకర్షించేందుకు ఇది సరైన వేదిక" అని అన్నారు.

2లో..

## వెనుకబడిన ప్రాంతాలకు పూర్వోదయ పథకం నిధులే కీలకం

- నిర్మలా సీతారామన్ కు వివరించిన సీఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని

2లో..



## ఈసారి దసరా నిరుడులెక్క కాదు

- మాంసం, మద్యం బంద్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దసరా పండుగ వేళ (అక్టోబర్ 2) హైదరాబాద్ లో మాంసం, మద్యం బంద్ కానుంది. అదే రోజున గాంధీ జయంతి రావడంతో వీటిపై నిషేధం ఉండనుంది. ఆ రోజున నగరవ్యాప్తంగా మాంసం విక్రయాలపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు.

2లో..

## సీపీ సజ్జనార్ ఆన్ డ్యూటీ

- హైదరాబాద్ కొత్త పోలీస్ బాస్‌గా వీసీ సజ్జనార్
- డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని ఉద్ఘాటన
- బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేయొద్దని సూచన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని ఉద్ఘాటించారు. అలాగే, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు కృషిచేస్తానని సజ్జనార్ పేర్కొన్నారు. అలాగే, బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల విషయంలో వీఐపీలకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. బెట్టింగ్‌ల కారణంగా యువత చెడిపోతుందని, వీటికి అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఐపీఎస్ అధికారి సజ్జనార్ స్పష్టం చేశారు. "దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరం ఎదుర్కొంటున్న ప్రధాన

2లో..

## సినీ ప్రముఖులతో సైబర్ క్రైమ్ పోలీసుల కీలక భేటీ

- భేటీకి హాజరైన చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, దిల్ రాజు
- పైరసీ గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు
- ఐబొమ్మ నిర్వాహకులకు సీవీ ఆనంద్ వార్నింగ్
- త్వరలోనే అరెస్ట్ చేస్తామని ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు సినిమా పరిశ్రమను దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న పైరసీ భూతం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో తెలిసి సినీ ప్రముఖులు నివ్వెరపోయారు. తాము ప్రచారం చేస్తున్న బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే పైరసీ ముఠాలకు నిధులు సమకూరుస్తున్నారనే చేదు నిజం

2లో..

## నా మీద ప్రతీకారం తీర్చుకోండి, కార్యకర్తలపై వద్దు

- ఘటనపై మొదటసారి స్పందించిన నటుడు విజయ్

2లో..



## సర్పంచ్ ఎన్నికలు జరగవు

- అభ్యర్థులు డబ్బులు ఖర్చు చేసుకోకండన్న ఈటల



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సోమవారం విడుదల చేసింది. తొలుత రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు, ఆ తర్వాత మూడు విడతల్లో గ్రామ పంచాయతీలకు (సర్పంచ్, వార్డుసభ్యులు) ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. అయితే ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే ఈ జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే.అయితే ఈ క్రమంలోనే బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన

2లో..

## అక్టోబర్ లో జూబ్లిహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్

దాదాపుగా అరవై లక్షలకుపైగా ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. మరణించిన వారు, శాశ్వతంగా వలసపోయిన వారు అలాగే.. రెండు ఓట్లు ఉన్న వారు ఇలా అందర్నీ తొలగించారు ఈ ప్రయత్నంపై వివాదం ఏర్పడినప్పటికీ అంతా పారదర్శకంగా చేస్తున్నామని ఈసీ ప్రకటించింది. అందుకే బీహార్ ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు వస్తాయేమోనని ఈసీ నాలుగు రోజుల సమయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. భారత రాష్ట్ర సమితి సిట్టింగ్ సీటు కావడంతో ఎలాగైనా సీటును నెలబెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతపేరును ఖరారు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నేతలంతా విజయం కకోసం రంగంలోకి దిగారు. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తమ పాలనపై వ్యతిరేకత రాలేదని నిరూపించుకునేందుకు గెలిచి తీరాల్సిన పరిస్థితిలో పడింది. ఇప్పటికే కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో గెలిచారు. అందుకే జూబ్లిహిల్స్ లోనూ సానుభూతి పని చేయదని తమ పార్టీ పాలనను మెచ్చి తమకే ఓట్లు వేస్తారని అనుకుంటున్నారు. ఈ నియోజకవర్గంలో మజ్లిస్ కు మంచి బలం ఉంది. ఆ పార్టీ పోటీ చేస్తే ఓ రకంగా పోరు ఉటుంది. పోటీ చేయకపోతే ఎవరికి మద్దతు ఇస్తుందన్నదానిపై ఫలితం ఆధారపడి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## బిహార్లో తుది ఓటరు జాబితాను విడుదల

ఎస్ఐఆర్ ప్రక్రియ తరువాత ఎలక్షన్ కమిషన్ బిహార్ ఓటర్ల జాబితాలో చాలా సవరణలు చేసింది. పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగించింది. ముసాయిదా జాబితా ప్రకారం, ఎస్ఐఆర్ ప్రక్రియకు ముందు బిహార్లో 7.89 కోట్ల మంది ఓటర్లు ఉంటే, అందులో 65.63 లక్షల మంది ఓటర్లను తొలగించింది. వీరిలో మరణించిన, నకిలీ పత్రాలు సమర్పించిన వారు ఉన్నట్లు పేర్కొంది. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల చిరునామాలను నవీకరించినట్లు తెలిపింది. ఎస్ఐఆర్ ప్రక్రియ కింద కొత్త ఓటర్ల పేర్లను కూడా ఓటరు లిస్ట్లో చేర్చినట్లు స్పష్టం చేసింది. ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 1 మధ్య ఏకంగా 16.56 లక్షలకు పైగా యువత కొత్తగా ఓటర్ రిజిస్ట్రేషన్ కోసం ఫారం–6ను సమర్పించారు. ఎన్నికల కమిషన్ అక్టోబర్ 4–5 తేదీల్లో బిహార్ను సందర్శించనుంది. దీని తరవాత ఏ క్షణంలోనైనా బిహార్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించవచ్చని తెలుస్తోంది. బిహార్ శాసనసభ పదవీకాలం 2025 నవంబర్ 22న ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 246 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

### వేడెక్కుతున్న రాజకీయం

ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో బిహార్లో రాజకీయం వేడెక్కుతోంది. కాంగ్రెస్, ఆర్జేడీలతో కూడిన మహాఘట్ బంధన్, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటములు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. 1990వ దశకం నుంచి అక్కడి రాజకీయ పటంలో కనిపించకుండా పోయిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ పట్టు సాధించేందుకు యత్నిస్తోంది. పూర్వ వైభవాన్ని తిరిగి సాధించేందుకు శ్రమిస్తోంది. అగ్రనేతల యాత్రలతో ఓటర్లకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే బీహార్లోని 80 స్థానాలకు కాంగ్రెస్ తన అభ్యర్థులను ఖరారు చేసింది. మరోవైపు అధికారంలో ఉన్న నితీశ్ కుమార్ కూడా తనదైన రీతిలో పావులు కదుపుతున్నారు. ప్రధాని మోదీ కూడా బిహార్పై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. మరోవైపు 2020 ఎన్నికల్లో సాధించిన విజయాన్ని రిపీట్ చేయాలని ఏఐఎంఐఎం భావిస్తోంది. ఇక ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ కూడా బరిలో ఉంది. పీకే ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసిన విషయం తెలిసిందే. దీనితో ఈసారి పార్టీల మధ్య పోటీ తీవ్రంగా ఉండే అవకాశం కనిపిస్తోంది.

## మాది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

నవంబర్లో విశాఖలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు రావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్కు వెయ్యి కిలోమీటర్ల మేర తీర ప్రాంతం కలిసి వచ్చే అంశం. ఏపీలో ప్రతి 50 కి.మీ కు పోర్టు ఏర్పాటు చేయాలనేది ఆలోచన. రాష్ట్రంలో మరిన్ని విమానాశ్రయాలు నిర్మించబోతున్నాం. ఉత్తమమైన లాజిస్టిక్స్కు కేంద్రంగా ఏపీని చేయాలనేది ఆలోచన అని తెలిపారు. 2047 నాటికి 2.47 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది యోచన. 10 విధానాలు నిర్దేశించుకుని లక్ష్యం సాధనకు కృషి చేస్తున్నాం. ఉపాధి, పేదరిక నిర్మూలన, ఉత్తమ లాజిస్టిక్స్ ద్వారా లక్ష్య సాధనకు చర్యలు తీసుకుంటాం. సమ్మిళిత వృద్ధి రేటుతో ఏపీ ముందుకెళ్తోందని చెప్పారు. పబ్లిక్–ప్రైవేట్ పార్టనర్షిప్ విధానం ద్వారా ఆదాయం సృష్టించినట్లు చెప్పిన చంద్రబాబు, ప్రస్తుతం రాష్ట్రంలో పీ4 విధానం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. రెండేళ్లలో రాష్ట్రంలో క్వాంటం కంప్యూటర్ల తయారీ చేపడతామని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని భవిష్యత్ ప్రణాళికలను, పెట్టుబడులు ఆకర్షించడానికి తీసుకునే చర్యలను వివరించడంలో ముఖ్యమైనదిగా మారింది.

## రేవంత్ రెడ్డిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

బహుమతిగా అందజేశారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్–2025 ఫైనల్ మ్యాచ్లో పాకిస్థాన్పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సరూర్ నగర్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ వేడుకలో అతిపెద్ద బతుకమ్మ, అతిపెద్ద జానపద నృత్యంగా సరూర్ నగర్ బతుకమ్మ వేడుక రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

## ఏపీలో యూనిట్ పెడితే సంపూర్ణ సహకారం

ఫెసిలిటీతో పాటు దీనికి అనుబంధంగా టైర్–1, టైర్–2 సరఫరాదారుల సహ ఉత్పత్తి యూనిట్ల రూపంలో కలిసి పనిచేసేలా ప్రతిపాదనను మంత్రి లోకేష్ వారి ముందుంచారు.

ఏపీలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భూమి లభ్యతతో పాటు ప్రాజెక్ట్ వేగవంతంగా పూర్తి, గ్లోబల్ క్వాలిటీ మాన్యుఫాక్చరింగ్, టెక్నాలజీ ట్రాన్స్ ఫర్ కు అనుకూలంగా ఉన్న రాష్ట్ర ఏరో స్పేస్ పాలసీని వివరించారు. తద్వారా రాష్ట్రాన్ని ఎగుమతి ఆధారిత ఏరోస్పేస్ హబ్ గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. ప్రధాన యూనిట్ తో పాటు సరఫరాదారులు, ఎంఎస్ఎంఈలు, భాగస్వాములు కలిసి పనిచేయగల ఇంటిగ్రేటెడ్ క్లస్టర్ ను ఏర్పాటుచేయాలని మంత్రి నారా లోకేష్ ఎయిర్ బస్ ను కోరారు. దీనివల్ల టైమ్ లైన్ రిస్క్ లు తగ్గడంతో పాటు లోకలైజేషన్ పెరిగి తక్కువ ఖర్చుతో విస్తృతస్థాయిలో తయారీ సాధ్యం అవుతుందని వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్న ఏరోస్పేస్ కారిడార్ లలో అనేక సైటింగ్ ఆప్షన్స్ ఉన్నాయని, అవి ఎయిర్ బస్ ప్రోగ్రామ్ అవసరాలకు, సరఫరాదారుల క్లస్టరింగ్, రవాణ సౌకర్యాలు, భవిష్యత్ విస్తరణలకు అనుగుణంగా ఉంటాయని వివరించారు.ఈ భేటీ కోసం మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా న్యూఢిల్లీ వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడిదారుల ప్రాధాన్య విధానాన్ని, వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండో సౌకర్యం, నిర్దిష్ట గడువులోగా ప్రాజెక్ట్ అమలు వంటి అంశాలతో పాటు చంద్రబాబు గారి బ్రాండ్, ప్రపంచస్థాయి పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించిన ఆయన ట్రాక్ రికార్డ్ ను వివరించారు.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఏపీ దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రపంచ ఏరోస్పేస్ రంగంలో ప్రఖ్యాతిగాంచిన ఎయిర్ బస్ రాష్ట్రంలో యూనిట్ నెలకొల్పేందుకు అవసరమైన పూర్తి ఎకో సిస్టమ్ అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

## వెనుకబడిన ప్రాంతాలకు పూర్వోదయ పథకం నిధులే కీలకం

ఆయన నొక్కిచెప్పారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

## సినీ ప్రముఖులతో సైబర్ క్రైమ్ పోలీసుల కీలక భేటీ

వారిని తీవ్రమైన షాక్కు గురి చేసింది. ఈ విషయం తెలియడంతో, భవిష్యత్తులో బెట్టింగ్ యాప్లకు సంబంధించిన ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకూడదని టాలీవుడ్ ఏకగ్రీవంగా నిర్ణయించుకుంది. ఇటీవల భారీ పైరసీ ముఠాలను అరెస్ట్ చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు, ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసేందుకు మంగళవారం నగరంలో సినీ పరిశ్రమ పెద్దలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అగ్ర హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, నాగచైతన్యతో పాటు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, పలువురు దర్శకులు, డిజిటల్ మీడియా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీసులు ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాల పనితీరును వివరించారు. సినిమాలు థియేటర్లలోకి రాకముందే హెచ్డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో చూసి అందరూ ఆశ్చర్యపోయారు. డిజిటల్ మీడియా సంస్థల సర్వర్లలో ఉన్న బలహీనమైన సైబర్ భద్రతను ఆసరాగా చేసుకుని హ్యాకర్లు సినిమాలను దొంగిలిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్ల నిర్వాహకులు భారీగా డబ్బు చెల్లిస్తున్నారని ఆధారాలతో సహా వివరించారు. ఈ మొత్తం వ్యవహారం తెలుసుకున్న డిజిటల్ మీడియా కంపెనీలు తమ సైబర్ భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేసుకుంటామని, సర్వర్ల రక్షణ కోసం మరింత ఖర్చు చేస్తామని హామీ ఇచ్చాయి. తెలుగు సినిమా పరిశ్రమను కాపాడటానికి పోలీసులు చేస్తున్న కృషిని హాజరైన సినీ ప్రముఖులందరూ మనస్ఫూర్తిగా అభినందించారు.పైరసీ ముఠా గుట్టురట్టు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు త్వరలోనే ఓటీటీ పైరసీ కంటెంట్ సైట్ అయిన 'ఐబొమ్మ' నిర్వాహకులను పట్టుకుంటామని చెప్పారు. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి, అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నామని, త్వరలో 'ఐబొమ్మ' నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తామని సీవీ ఆనంద్ వెల్లడించారు.

## నా మీద ప్రతీకారం తీర్చుకోండి, కార్యకర్తలపై వద్దు

చెన్నై (ప్రశ్న న్యూస్) కరూర్ తొక్కిసలాట ఘటనపై నటుడు, టీవీకే చీఫ్ విజయ్ తొలిసారి స్పందించారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని, ఇలాంటిది ఎప్పుడూ తన జీవితంలో ఎదుర్కొలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన జరగకుండా ఉండాల్సిందని విజయ్ అభిప్రాయపడ్డారు. నిజం త్వరలోనే బయటపడుతుందని వ్యాఖ్యానించారు. అంతేకాదు, తాను భద్రతకే ప్రాధాన్యత ఇస్తానన్న విజయ్.. తనను టార్గెట్ చేయండి కానీ, ప్రజలను కాదని అని పేర్కొన్నారు. త్వరలోనే బాధితులను కలుస్తానని తెలిపాడు. అంతేకాదు, తిరుపతికి వెళ్లి శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుంటానని ప్రకటించారు. 'ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మాపై ప్రతీకారం తీర్చుకోడానికి ప్రయత్నిస్తున్నారా? కానీ, మేము ఎలాంటి తప్పుచేయలేదు' అని విజయ్ పేర్కొన్నారు. 'ముఖ్యమంత్రి సర్ మీరు ఏదైనా ప్రతీకారం కోసం ప్లాన్ చేస్తే అది నాపైనే చేయండి, మా నాయకులను టచ్ చేయకండి నేను ఎక్కడికి పోను ఇల్లు లేదా ఆఫీసులో ఉంటా' అని స్టాలిన్ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు.కరూర్ తొక్కిసలాట ఘటనలో టీవీకే జిల్లా సెక్రెటరీ మతియఝగన్పై పోలీసులు హత్యాయత్నం, నేరపూరిత హెూమిసైడ్, ప్రజా భద్రతకు ముప్పు కలిగించడం వంటి సెక్షన్ల కిందట పోలీసులు కేసు నమోదుచేయడంతో విజయ్ పైవిధంగా స్పందించినట్టు తెలుస్తోంది. అలాగే, మరో ఇద్దరు సీనియర్ టీవీకే నేతలు జనరల్ సెక్రెటరీ ఎన్ బస్సీ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ నిర్మలా శేఖర్లపై కూడా కేసు నమోదయ్యింది. గుర్తుతెలియని ఓ పోలీసు అధికారి నమోదుచేసిన మూడో కేసు ప్రకారం విజయ్ పై 'ఉద్దేశపూర్వకంగా అధికార ప్రదర్శన' – అంటే ర్యాలీకి వెళ్లే మార్గంలో షెడ్యూల్లో లేని ప్రాంతంలో ప్రసంగించడం, హైప్, అంచనాలు పెంచడానికి ఉద్దేశపూర్వకంగా ఆలస్యంగా రావడం వంటి కారణాలే తొక్కిసలాటకు దారితీసినట్టు అభియోగం మోపారు.అయితే, ఈ అభియోగాలపై విజయ్ స్పందిస్తూ తానుగానీ, తన పార్టీ గానీ ఎటువంటి తప్పుచేయలేదని అన్నారు. సురక్షిత ప్రదేశంలో ర్యాలీ నిర్వహణ సహా భద్రత ప్రోటోకాల్ అనుసరించామని తెలిపారు. 'నా పర్యటనలో ప్రజల భద్రతకు సంబంధించిన ఎటువంటి రాజీపడలేదు, అన్ని రాజకీయ అంశాలను పక్కన పెట్టి, అలాంటి (సురక్షితమైన) ప్రదేశంలో సభ నిర్వహణకు పోలీసుల అనుమతి తీసుకున్నాం' అని విజయ్ స్పష్టం చేశారు. కాగా, సెప్టెంబరు 27న తమిళనాడులోని కరూర్లో విజయ్ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట చోటుచేసుకుని 41 మంది ప్రాణాలు కోల్పోగా.. 100 మందికిపైగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత విజయ్ స్పందించారు.

## ఈసారి దసరా నిరుడులెక్క కాదు

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని రిటైల్ మాంసం దుకాణాలు, చికెన్ సెంటర్లు, స్లాటర్ హౌస్లను (కబేళాలు) అక్టోబర్ 2న తప్పనిసరిగా మూసి ఉంచాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఈ నిబంధనను పాటిస్తున్నట్లు కమిషనర్ తన ప్రకటనలో గుర్తుచేశారు. జీహెచ్ఎంసీ చట్టం 1955, సెక్షన్ 533బి కింద స్టాండింగ్ కమిటీ చేసిన తీర్మానం ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాధారణంగా దసరా పండుగ రోజు మాంసం అమ్మకాలు అత్యధికంగా ఉంటాయి. ఈసారి గాంధీ జయంతి కారణంగా దుకాణాలు మూసివేయాలన్న ఆదేశాలు రావడంతో విక్రయదారులు ఆందోళన చెందుతున్నారు. పండుగ సీజన్లో వ్యాపారంపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు వాపోతున్నారు. దీంతో మాంసం ప్రియులు దసరా వేడుకల కోసం ఒకరోజు ముందుగానే మాంసం కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## సీపీ సజ్జనార్ ఆన్ డ్యూటీ

సమస్య అయిన డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతాం. హైదరాబాద్కు మాదకద్రవ్యాలను అక్రమంగా తరలించే ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటాం, ఈ విషయంలో ఇతర రాష్ట్రాల పోలీసుల సాయం తీసుకుని, సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. అవసరమైతే ఎక్కువ మంది సిబ్బందిని కేటాయించి చర్యలు చేపడతాం, సైబర్ నేరగాళ్ల ఆటకట్టించేందుకు పలు చర్యలు చేపట్టాం. ఎక్కువగా వృద్ధులనే కేటుగాళ్లు టార్గెట్ చేసి మోసాలకు తెగబడుతున్నారు. సైబర్ క్రైమ్లపై ప్రజలకు అవగాహన, అప్రమత్తత లేకపోవడంతోనే చాలా మంది నష్టపోతున్నారు. వీటిపై నగరవాసులు అవగాహన పెంచుకోవాలి.. స్టాక్ మార్కెట్లో పెట్టుబడుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి" అని సజ్జనార్ సూచించారు."హైదరాబాద్ నగరంలో నేరాల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం, ఆన్లైన్ బెట్టింగ్ల వల్ల యువత నష్టపోతోంది ఈ బెట్టింగ్ యాప్లకు ప్రమోషన్లో విషయంలో వీఐపీలు ఆలోచించుకోవాలి వాటికి దూరంగా ఉండాలి డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే ఫోన్ కాల్స్కు స్పందించొద్దు అరుదైన వ్యాధులకు మందులు అంటూ చేసే మోసాలూ కూడా పెరుగుతున్నాయి ఆన్లైన్ మోసాలకు పాల్పడేవారిపై ప్రత్యేక నిఘా పెడతాం కల్తీ ఆహారంపై ప్రత్యేక దృష్టిసారించి, టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాం. మార్కెట్ నిఘా వ్యవస్థతో కల్తీ నేరగాళ్ల భరతం పడతాం" అని స్పష్టం చేశారు. అలాగే, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య గురించి కూడా సజ్జనార్ ప్రస్తావించారు. 'నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారింది. ఏటా రోడ్లపైకి లక్షల్లో కొత్త వాహనాలు వస్తున్నాయి. ప్రస్తుతం జీఎస్టీ తగ్గించడంతో కొనుగోళ్లు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయి.

పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించే కృషి చేస్తాం. ట్రాఫిక్ వల్ల సమయం వృథా కావడమే కాదు. ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది మద్యం సేవించి వాహనాలు నడిపితే వదిలేది ప్రసక్తేలేదు. వాళ్లను రోడ్ టెర్రరిస్టులుగా భావించి చర్యలు తీసుకుంటాం అలాగే, చిన్నారులు, మహిళలపై లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడినా, వారికి జోలికి వచ్చినా సీరియస్గా తీసుకుంటాం" అని సజ్జనార్ హెచ్చరించారు.

## సర్పంచ్ ఎన్నికలు జరగవు

ఇంటర్వ్యూలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైందని అశావహులు దసరాకు ఎక్కువగా ఖర్చు పెట్టుకోవద్దని సూచించారు. బీసీ రిజర్వేషన్ల జీవో అంశం కోర్టులో పెండింగ్లో ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు ఏ పార్టీ వ్యతిరేకం కాదని తెలిపారు. రేవంత్ రెడ్డికి బీసీల మీద ప్రేమ లేదని తేలిపోయిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై రేవంత్ సర్కార్ సరైన పద్ధతిలో ముందుకు వెళ్లడం లేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో చట్టబద్దంగా నిలిచే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారని అన్నారు. ఒకవేళ కోర్టు ఈ జీవోను కొట్టివేస్తే వారు అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కోర్టు కొట్టివేసిందని సాకు చెప్పే అవకాశం ఉందని ఆరోపించారు. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్షల మంది బరిలో నిలుస్తారని చెప్పారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల కోసం దావత్లు ఇస్తున్నారని, ఎంత ఖర్చైనా గెలవాలని చూస్తారని అన్నారు. డబ్బులు లేకుండా ఎన్నికలు జరిగే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. అభ్యర్థులు ఖర్చు పెట్టిన తర్వాత ఈ ఎన్నికల ప్రక్రియ చెల్లకపోతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏ నిర్ణయం చేసినా అది చట్టబద్దంగా ఉండాలని అన్నారు.

## పాఠశాల పరిసరాల పరిశుభ్రతలో హెచ్ఎం, పోషకుల భాగస్వామ్యం

ముథోల్,: దండేపల్లి మండలంలోని గుడిరేవు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిసరాలను పాఠశాల హెచ్ఎం బుచ్చన్న, పాఠశాల పోషకులు కలిసి పరిశుభ్రం చేశారు. దసరా సెలవుల కారణంగా పాఠశాల మైదానంలో పెరిగిన గడ్డిని తొలగించడానికి కలుపు నివారణ మందును స్ప్రే చేశారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చే నాటికి మైదానం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.

## కౌట గ్రామంలో కన్య పూజలు

నిర్మల్, : బాసర మండలం కౌట గ్రామంలోని దుర్గాదేవి మండపంలో ఈ రోజు కన్య పూజలు ఘనంగా జరిగాయి. ఈ పూజలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కన్యలకు వస్త్రాలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

## ఆసిఫాబాద్ జిల్లాలో అమల్లోకి ఎన్నికల కోడ్

ఆసిఫాబాద్,: స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఆసిఫాబాద్ ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. అక్టోబర్లో జరిగే ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, చెక్పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేసి అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. డబ్బు, మద్యం, ఇతర సామగ్రి జిల్లాలోకి సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించి, పారదర్శకంగా విచారణ చేపట్టాలని, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించాలని, మట్కా, గంజాయి, పేకాట వంటి వాటిని ఉపేక్షించొద్దని సూచించారు.

## నిరుపేదలకు చప్పిడి ప్రకాశ్ బియ్యం పంపిణీ



సిర్పూర్, : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ గ్రామంలో సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్, తన తండ్రి చప్పిడి పెంటయ్య జ్ఞాపకార్థం నాలుగు నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల చొప్పున మొత్తం 1 క్వింటల్ బియ్యాన్ని పంపిణీ చేశారు. ఉన్నదానిలో కొంతైనా పేదలకు సహాయం చేస్తే వారి జీవనానికి తోడ్పాటు అందుతుందని, ఇలాంటి సహాయాన్ని పలువురు అభినందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు చౌదరి గుండయ్య, ఆనంద్, ప్రసన్న మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా వేడుకల కోసం కిష్టంపేటలో కులాల వారీగా సమీక్ష

జగిత్యాల,: చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో రానున్న దసరా వేడుకల కోసం మంగళవారం గ్రామ పంచాయతీలో కులాల వారీగా సమీక్ష జరిగింది. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరంలాగే ఏర్పాట్లపై కులాల నుంచి వివరణ కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిష్టంపేట పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, నాయకులు, యువత పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై ఈటెల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు

కరీంనగర్, : బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ సర్పంచ్ అభ్యర్థులను ఉద్దేశించి డబ్బులు ఖర్చు పెట్టవద్దని, దసరాకు తొందరపడి దావత్లు ఇవ్వొద్దని మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్నికలు ఇప్పుడే జరగకపోవచ్చని, రాజ్యాంగబద్ధం కాని ఎన్నికలు కోర్టు కొట్టేస్తే అభ్యర్థులకే నష్టం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మహారాష్ట్ర ఎన్నికలు రద్దయిన ఉదాహరణను ప్రస్తావిస్తూ, బీసీలకు 42% రిజర్వేషన్ల పేరుతో రేవంత్ సర్కార్ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. ఈటెల వ్యాఖ్యలు ప్రస్తుతం వాట్సాప్లో వైరల్ అవుతున్నాయి.

## పోరండ్ల గ్రామంలో దుర్గామాతకు అష్టమి పూజలు ఘనంగా నిర్వహణ

మానకొండూరు,: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల గ్రామంలోని పాత గ్రామపంచాయతీ ఆవరణలో గల దుర్గామాత మండపంలో మంగళవారం అష్టమి సందర్భంగా అర్చకులు కలకుంట్ల శేషాచారి ఆధ్వర్యంలో మహిళలు అత్యంత వైభవంగా అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు.

అనంతరం అమ్మవారికి పసుపు, కుంకుమ, కుడుకలు, కొత్త చీరలు, పెట్టి బియ్యం పోసారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు, భవానీ సేవాసమితి సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో పూసల సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా ముగింపు

సిరిసిల్ల, ? రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో పూసల సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా జరిగాయి. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మతో పండుగ ముగిసింది. బహుమతుల కార్యక్రమంలో మద్ది వేణి శ్రీనివాస్ మంజుల మొదటి విజేతగా, తీగల సంధ్యా సాయిరాం రెండో విజేతగా నిలిచారు. ఆటపాటలు, పిల్లల కోలాహలాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూసల మహిళా సంఘ సభ్యులతో పాటు గౌరవ అధ్యక్షులు మద్ది వేణి లక్ష్మణ్, అధ్యక్షులు మద్ది వేణి కృష్ణ, కోశాధికారి మద్ది వేణి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మద్ది వేణి దేవేందర్, ముద్రకొల ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి ముద్రకొల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మద్ది వేణి శ్రీనివాస్, కోనేటి సతీష్, గుడ్ల శ్రీనివాస్, సీఐ ప్రవీణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు, మహిళా సభ్యురాలు పలువురు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు

### అద్భుత అలంకరణకు ప్రథమ బహుమతి

పెద్దపల్లి, : పెద్దపల్లి జిల్లా మంథనిలో సద్దుల బతుకమ్మ సందర్భంగా, చక్కటి అలంకరణతో చేసిన బతుకమ్మకు ప్రథమ బహుమతి లభించింది.

డిజె పాటలు లేకుండా సొంతంగా పాటలు పాడిన వారికి కూడా బహుమతులు అందాయి. ఈ బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేసినట్లు సమాచారం. ఈ ఉత్సవాల వివరాలను వీడియోలో చూడవచ్చు.

## కొలనుపాక యువకుడికి అంతర్జాతీయ పురస్కారం

ఆలేరు, : అంతర్జాతీయ సంస్థ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా, సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న యువతను గుర్తించి న్యూఢిల్లీలో సత్కరించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాక గ్రామానికి చెందిన బొంకూరి కార్తీక్ కు వరల్డ్ రికార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంగ్లాండ్ మరియు యంగ్ కమ్యూనిటీ చాంపియన్ అవార్డ్ 2025 లభించింది. గతంలోఎన్ఎస్ఎస్ ఇంటిగ్రేషన్ క్యాంప్ లో గోల్డ్ మెడల్ సాధించిన కార్తీక్, రక్తదాన శిబిరాలు, ప్రకృతి పర్యావరణ రక్షణ, మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్, జాతీయ ఐక్యత, మతసామరస్యత వంటి సామాజిక చైతన్య కార్యక్రమాలలో పాల్గొన్నందుకు ఈ అవార్డును అందుకున్నారు.

## వెంకటాపూర్‌లో జగదంబ మాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

బాన్సువాడ, : కామారెడ్డి జిల్లా గాంధారి మండలం వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ జగదంబ మాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం పురోహితులు రఘుపతి శర్మ అమ్మవారిని దుర్గామాత అలంకరణలో ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

## తాడ్కోల్‌లో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

కామారెడ్డి, : కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో 22వ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామ వ్యవస్థాపక సభ్యులు, భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతున్న ఈ ఉత్సవాలు, ఈ సంవత్సరం మరింత ఉత్సాహంగా జరుగుతున్నాయి. ప్రత్యేక పూజలు, హోమాలు, కళాకారుల వినోద ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దుర్గామాత అవతారాల అలంకరణలు భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గ్రామస్థులు అందరినీ ఆహ్వానించి, అమ్మవారి ఆశీర్వాదం పొందాలని కోరుతున్నారు.

## రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించాలని విద్యాశాఖ ఆదేశం

జుక్కల్, : గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి రావడంతో కామారెడ్డి జిల్లాలోని అన్ని పాఠశాలలు, కార్యాలయాల్లో రాజకీయ నాయకుల ఫోటోలు కనిపించరాదని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.రాజు మంగళవారం స్పష్టం చేశారు. ప్రధానోపాధ్యాయులు రాజకీయాలకు సంబంధించిన ఫోటోలు, క్యాలెండర్లు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

## వేల్పూర్ లో దుర్గా దేవి ఉత్సవ విగ్రహం ఘనంగా ఊరేగింపు

ఎల్లారెడ్డి, : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో మంగళవారం దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బీసీ కాలనీ నుండి దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామాలయం వరకు ఉత్సవ విగ్రహాన్ని పలు కాలనీల గుండా మహిళల మంగళ హారతులు, స్వాముల ఆటపాటలు, మహిళల కోలాటాల మధ్య ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు.. పల్లకి సేవ



షాద్‌నగర్, : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని భవాని మాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆహ్లాదకరంగా ఉన్నాయని, అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి అండగా టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్

రాజేంద్రనగర్, : జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటామని టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ రాష్ట్ర కన్వీనర్ పేపర్ శ్రీనివాస్ భరోసా కల్పించారు. మంగళవారం, నందిగామ మండలానికి చెందిన మృతి చెందిన జర్నలిస్టు రమేష్ (ప్రజా కలం రిపోర్టర్) భార్యకు తెలంగాణ మీడియా అకాడమీ సంక్షేమ నిధి నుండి మంజూరైన లక్ష రూపాయల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా, జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని శ్రీనివాస్ తెలిపారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు

ఇబ్రహీంపట్నం, : దసరా నవరాత్రుల సందర్భంగా షాద్‌నగర్ శ్రీనగర్ కాలనీలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను సత్కరించారు. యువత ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ సామాజిక సేవ చేయాలని, కాలనీల్లో దేవి ఉత్సవాలు ప్రజలను సంఘటితం చేసి సత్సంకల్పాలతో ముందుకు నడిపిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.

## బతుకమ్మ చివరిరోజు

### కోడంగల్‌లో పిల్లలు, పెద్దల సంబరాలు

కొడంగల్,: కోడంగల్‌లో బతుకమ్మ పండుగ చివరిరోజు పిల్లలు, పెద్దలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ ఆటపాటలతో అందరూ పరవశించిపోయారు. దసరా పండుగ సెలవులు రావడంతో పిల్లలు ఆనందంగా సంబరాల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల హామీలు కూడా ఈ ఉత్సవాల్లో చర్చనీయాంశమయ్యాయి.

# ఓ వైపు జాతీయ వాదం.. మరో వైపు విభజనవాదం

భారతదేశం ప్రస్తుతం రెండు వ్యతిరేక దిశల్లో పయనిస్తోంది. ఒకవైపు జాతీయవాద భావనలు బలపడుతుండగా, మరోవైపు విభజన శక్తులు కూడా ఊపందుకుంటున్నాయి. ఈ విరుద్ధతలు సమాజంలో ఉద్రిక్తతలను పెంచుతున్నాయి.దేశవ్యాప్తంగా జాతీయవాద భావనలు పటిష్టమవుతున్నాయి. విద్యా సంస్థల్లోనూ ఈ పోకడ స్పష్టంగా కనిపిస్తోంది. దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు, ప్రముఖ యూనివర్శిటీల్లో జాతీయ భావనలతో కూడిన సంఘాలు విజయాలు సాధిస్తున్నాయి. ఇది కేవలం విద్యార్థి రాజకీయాలకే పరిమితం కాదు.. స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీలు మరియు పార్లమెంటరీ ఎన్నికల్లో కూడా జాతీయవాద పార్టీలు తమ ఆధిక్యతను నిరూపిస్తున్నాయి. అంతేకాకుండా, ధార్మిక జాగృతి ఒక ఉద్యమ రూపం దాలుస్తోంది. ఆలయ పర్యటనలు పెరుగుతున్నాయి, భక్తుల సంఖ్య గణనీయంగా వృద్ధి చెందుతోంది. ఈ ధోరణి సమాజంలో ఐక్యతను ప్రోత్సహిస్తుంది, కానీ దీనిని విచ్ఛిన్న శక్తులు దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. జాతీయవాదం బలపడటం దేశ ఐక్యతకు బలమిస్తుంది, అయితే ఇది అతివాద రూపాలు దాల్చకుండా చూడాలి.జాతీయవాదం పెరుగుతున్నప్పటికీ, దీనికి విరుద్ధంగా కులం, మతం ఆధారిత విభజనలు కూడా బలపడుతున్నాయి. రాష్ట్ర స్థాయి, జాతీయ ఎన్నికల్లో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా సమాజాన్ని చీల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది కేవలం రాజకీయాలకే పరిమితం కాదు.. సామాజిక స్థాయిలో కూడా విష సంస్కృతిని ప్రోత్సహిస్తోంది. అంతేకాకుండా, ఉగ్రవాద కార్యకలాపాలు చిన్న పట్టణాలకు విస్తరిస్తున్నాయి. గతంలో పెద్ద నగరాలకే పరిమితమైన ఈ సమస్య, ఇప్పుడు గ్రామీణ మరియు చిన్న పట్టణాల్లోనూ వ్యాపిస్తోంది. వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు డిజిటల్ మాధ్యమాల ద్వారా విధ్వంసకర చర్యలకు పాల్పడుతున్నట్లు బయటపడుతోంది. ఈ విభజనలు సమాజ ఐక్యతను బలహీనపరుస్తాయి. ఇవి దీర్ఘకాలిక సవాళ్లను సృష్టిస్తాయి.దేశంలో మత ఆధారిత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. ప్రముఖ నగరాల్లో విదేశీ భావనలతో కూడిన నినాదాలు, చిహ్నాలు కనిపిస్తున్నాయి, ఇది దేశీయ ఐక్యతకు హానికరం. కొన్ని న్యాయస్థానాల తీర్పులు ఇలాంటి చర్యలకు మార్గం సుగమం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఫలితంగా అల్లర్లు, హింసాత్మక సంఘటనలు పెరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాల్లో ఈ సమస్యలు తీవ్రమవుతున్నాయి. మత సంబంధిత చిహ్నాలు నినాదాలు హింసకు దారితీస్తున్నాయి. స్థానిక సంస్కృతి, పండుగలపై అభ్యంతరాలు లేవనెత్తడం ద్వారా ప్రభుత్వాలు కూడా జోక్యం చేసుకోవాల్సి వస్తోంది. ఈ ధోరణి మత సామరస్యాన్ని దెబ్బతీస్తుంది.. సమాజంలో భయాందోళనలను పెంచుతుంది.ఈ విద్వేషాల వెనుక కొన్ని విచ్ఛిన్నకర గ్రూపులు, బయటి ప్రభావాలు ఉన్నట్లు కనిపిస్తోంది. పొరుగు దేశాల్లో రాజకీయ మార్పులు జరిగిన తరహాలో, భారతదేశంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చిన్న గ్రూపులు స్థానిక స్థాయిలో ప్రభావం చూపుతూ, జాతీయ ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయి. చారిత్రక ఘటనల సమయంలో కూడా ఇలాంటి నినాదాలు, చర్యలు కనిపిస్తున్నాయి, ఇది ఒక వ్యూహాత్మక ప్యాటర్న్‌ను సూచిస్తుంది. ఈ గ్రూపులు సమాజాన్ని విభజించడం ద్వారా దేశ స్థిరత్వాన్ని దెబ్బతీయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి ప్రభావాలు దీర్ఘకాలంలో దేశ భద్రతకు ముప్పు కలిగిస్తాయి.జాతీయవాదం, విచ్ఛిన్న శక్తుల మధ్య ఈ సంఘర్షణ దేశ భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. ఐక్యతను పటిష్టం చేస్తూ, విభజనలను అరికట్టడం అవసరం. లడఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించినప్పుడు స్థానికులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. అయితే కొద్ది కాలంలోనే రాష్ట్ర హోదా కోసం డిమాండ్ ప్రారంభమైంది. ఇది సహజసిద్ధమైన స్థాని క హక్కుల పోరాటం కాకుండా, ప్రణాళికబద్ధమైన రాజకీయ తద్వారా అంతర్జాతీయ దష్టి ఆకర్షించాలనే ప్రయత్నం అని చెప్పవచ్చు. మెగసెసె అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చూ, ఈ ఉద్యమానికి ప్రధాన నాయకుడిగా ఎదిగారు. ఆయన నడిపిన సంస్థలకు లైసెన్స్ రద్దు కావడమే మొదటి ఘర్షణ. వాంగ్‌చూ తండ్రి కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి కావడం వలన ఆయన రాజకీయ నేపథ్యం కూడా దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశం. ఆయన సంస్థలకు ఇచ్చిన భూమి లీజు రద్దు తరువాత ఆయన క్రమంగా రాష్ట్ర హోదా ఉద్యమం మొదలు పెట్టారు. అయితే ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ? ఒక విద్యా, సాంస్కృతిక కార్యకర్త ఒక్కసారిగా ఎందుకు హింసాత్మక ఉద్యమానికి పూనుకుంటారు? సమాధానం ? ఒకవైపు వ్యక్తిగత నష్టం, మరోవైపు రాజకీయ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్న వ్యూహం.లడఖ్ ఉద్యమాన్ని కేవలం స్థానిక అసంతృప్తిగా చూడటం తేలికైన నిర్ణయమే అవుతుంది. వాంగ్‌చూ ప్రసంగాలు శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన అల్లర్ల తీరును పోలి ఉన్నాయని పరిశీలకులు చెబుతున్నారు.

ఇక అరెస్ట్ అయిన వారిలో కొందరు నేపాల్‌కు చెందినవారు కావడం కూడా ఈ వాదనను బలపరుస్తోంది. చిన్నచిన్న ప్రాంతాల్లో హింస చెలరేగించడం ద్వారా ప్రపంచ మీడియా అటెన్షన్ పొందాలన్న గ్లోబల్ ప్రొటెస్టు మోడల్ ఇక్కడ ప్రయోగించినట్లు కనిపిస్తోంది.ప్రభుత్వాలు, సమాజం, విద్యా సంస్థలు కలిసి ఈ సవాళ్లను ఎదుర్కోవాలి. విచ్ఛిన్నకర శక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే సమతుల్యమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఇది కేవలం రాజకీయ సమస్య కాదు.. సామాజిక బాధ్యత కూడా..!

## మధురవనం దోపిడీ...

**నల్గొండ :** అది కొండమల్లేపల్లిలోని మండలంలోని కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామం. పైగా హైదరాబాద్– నాగార్జునసాగర్ హైవే. ఇంకేముందీ పచ్చని భూముల్ని వెంచర్లుగా మార్చేసి.. రంగురంగుల బ్రోచర్లతో కస్టమర్లను బురిడీ కొట్టించి.. ఆఫర్ల పేరుతో ప్లాట్లను అంటగడుతున్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ భారీ ఫామ్ లాండ్ దందాకు తెరలేపింది.మధురవనం పేరుతో ఏకంగా 243 ఫామ్ ల్యాండ్ ప్లాట్లను వెంచర్‌గా చేసి విక్రయాలను మొదలుపెట్టింది. అయితే సదరు వెంచర్ ఏర్పాటుకు కనీస అనుమతులు లేకపోవడం గమనార్హం. అయితే ఈ ఫామ్ ల్యాండ్ అక్రమ దందాకు రెవెన్యూ యంత్రాంగం వంతపాడుతుండడం కొసమెరుపు. వ్యవసాయ భూమిని గుంటల్లో రిజిస్ట్రేషన్ చేసేందుకు కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం వేదిక అయ్యింది. ఇంత జరుగుతున్నా.. జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొద్దు నిద్రను వీడడం లేదు.కొండమల్లేపల్లి మండలంలోని కోల్‌ముంతల్‌పహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 89, 90,92, 93ల్లో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ ఆధ్వర్యంలో మధురవనం పేరు ఫ్యామ్ ల్యాండ్ వెంచర్ ఏర్పాటయ్యింది. ఈ వెంచర్‌లో ఒక గుంట దగ్గరి నుంచి మొదలు పెడితే.. ఐదారు గుంటల వరకు గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. నిజానికి డీటీసీపీ, రేరా వంటి అనుమతులేవి లేకుండానే ఫామ్ ల్యాండ్ ప్లాట్ల విక్రయాలు జోరందుకున్నాయి.అయితే సదరు వెంచర్ యాజమాన్యం ఇందులో కొత్త తరహా దందాకు తెరలేపింది. రిజిస్ట్రేషన్లు గుంటల్లో చేస్తున్నప్పటికీ.. అమ్మకాలు మాత్రం గజాల లెక్కన డబ్బులు దండుకుంటుండడం గమనార్హం. అయితే ప్రతి ఆదివారం స్పెషల్ ఆఫర్ పేరుతో కస్టమర్లను వెంచర్ వద్దకు తీసుకొచ్చి నాన్‌వెజ్ భోజనం.. రంగురంగుల బ్రోచర్లతో బురిడీ కొట్టించి ప్లాట్లను అంటగట్టేస్తున్నారు.పైగా హైదరాబాద్– నాగార్జునసాగర్ హైవే కావడంతో హైదరాబాద్ మహానగరంతో పాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లా కేంద్రాల నుంచి సైతం కస్టమర్లను కార్లలో తరలించి ప్లాట్లు కొనుగోలు చేసేలా మాయమాటలు చెబుతుండడం కొసమెరుపు.హైదరాబాద్– నాగార్జునసాగర్ హైవేదే భవిష్యత్ అంతా.. ఫ్యూచర్‌లో ఇక్కడ సైతం ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ వంటివి రాబోతున్నాయి. హైదరాబాద్ చుట్టూ పక్కలా భూమి అయిపోయింది. ఇక మిగిలింది ఈ హైవేకే. పైగా నాగార్జునసాగర్ ప్రాజెక్టును హైదరాబాద్ మహానగరం భవిష్యత్‌లో పర్యాటకంగా కలిసిపోయే పరిస్థితి వస్తుందంటూ కస్టమర్లను గాలిలోనే మేడలు కట్టేలా చేస్తున్నారు.వాస్తవానికి సగటు సామాన్యుడు భవిష్యత్ అవసరాల కోసం.. పిల్లల ఫ్యూచర్ కోసం మాత్రమే ప్లాట్లను కొనుగోలు చేస్తుంటారు. ఆ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని కస్టమర్లు ప్లాట్లు బుక్ చేసే వరకు వదలడం లేదు.ఈ దందాలో ఏజెంట్లు, దళారులకు భారీగా కమిషన్లు ఇస్తుండడంతో ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఇదే పనిచేస్తూ తొటి ఉద్యోగులు, బంధువులు, స్నేహితులకు అక్రమ ప్లాట్లను అంటగడుతున్నారు. తీరా ఆ ఫాట్లలో ఇల్లు కట్టుకోవాలంటే.. మస్తు తిప్పలు పడాల్సి వస్తుంది. దీంతో అప్పుడు లబోదిబోమనడం కస్టమర్ల వంతుగా మారింది. ఈ దందాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగం చేష్టలూడిగి చూస్తోంది.

## ఐఏఎస్‌లపై మంత్రుల గుర్రు

**హైదరాబాద్ :** అంతా మేమే. అమాత్యులైనంత మాత్రాన వాళ్లు చెప్తే వినాలా..వాళ్లకు ఏం తెలుసు. మా డైరెక్షన్స్ ప్రకారమే వాళ్లు నడుచుకోవాలి. ఇది తెలంగాణలోని కొందరు ఐఏఎస్, ఐపీఎస్ ల తీరు అంటూ.. సెక్రటేరియట్ లో గుసగుసలు మొదలయ్యాయి. మంత్రుల ఆదేశాలను బ్యూరోక్రాట్స్ పిచ్చ లైట్ తీసుకుంటున్నారట. పైగా మీకేం తెలుసు అన్నట్లుగా నేరుగా మంత్రులతోనే మాట్లాడుతున్నారట. మంత్రులకే సలహాల మాదిరిగా క్లాసులు పీకుతున్నారట కొందరు అధికారులు. మంత్రి అంటే. సీఎం తర్వాత ప్రభుత్వంలో కీలక ర్యాంకున్న నేత. రెండు మూడు శాఖలు మంత్రి పరిధిలోనే ఉంటాయి. మంత్రులుగా వాళ్లకు కొత్త అయినా, పాత వాళ్లు అయినా ఆయా శాఖలకు వారే బాసులు. వారి నిర్ణయాలను అమలు చేయాల్సిన బాధ్యత బ్యూరోక్రాట్స్ ది. ఓఎస్డీలు, పీఎస్‌లు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ..అమాత్యుల ఆర్డర్స్ ప్రకారం నడుచుకోవాల్సిందే. ఎక్కడైనా ఇదే జరుగుతుంటుంది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంతమంది ఐఏఎస్ అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారట. అసలు మంత్రులకు ఏమీ తెలియదు.. వాళ్లు చెప్పినట్లు తాము పని చేసేది ఏంటన్నట్లు బిహేవ్ చేస్తున్నారట. ఒకవేళ ఫస్ట్ టైమ్ మినిస్టర్స్‌గా ఉన్నవాళ్లకు కొన్ని విషయాలు తెలియకపోయినా..అమాత్యులకు బ్యూరోక్రాట్స్ సలహాలు, సూచనలు ఇవ్వడం కామన్. వారికి అర్థమయ్యేలా ఎక్స్‌ప్లెయిన్ చేయాల్సిన బాధ్యత కూడా సెక్రటరీలదే.కానీ ఈ మధ్య కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కం మంత్రికి చేదు అనుభవం ఎదురైందట. మంత్రి ఫోన్ చేసిన సందర్భంలో ఓ సీనియర్ ఐఏఎస్ ఫోన్‌లో మాట్లాడిన తీరు ఆ మంత్రి పేషీలో హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి అనే హోదాను గౌరవించకుండా, ఆ ఐఏఎస్ ఇష్టానుసారంగా మాట్లాడటంతో మంత్రి ఇబ్బంది పడ్డారని..ఆ సమయంలో అక్కడే ఉన్న కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నారు. ప్రజా సమస్యే కదాని అందరి ముందు స్పీకర్ ఫోన్‌లో మాట్లాడటమే ఆ అమాత్యుని పరువు పోయేలా చేసిందనే టాక్ నడుస్తోంది.ఓ కొత్త మంత్రి శాఖకు చెందిన ఫైల్స్ ఆ శాఖ సెక్రటరీ దగ్గర చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని వెంటనే క్లియర్ చేయాలని చెప్పేందుకు సంబంధిత సెక్రటరీకి మంత్రి ఫోన్ చేశారు. సెక్రటరీ గారు..వెంటనే ఆ ఫైల్స్ క్లియర్ చేసి పంపండి ప్లీజ్ అని గౌరవంగానే కోరారట ఆ మంత్రి గారు. కానీ సెక్రటరీ మాత్రం మంత్రి అనే కనీస మర్యాద కూడా ఇవ్వకుండా ఎడపెడా వాగేశారట. ఏంటీ..మీరు ఎప్పుడు పడితే అప్పుడే ఫోన్ చేస్తారా? ఇలా పదే పదే ఫోన్ చేస్తే ఎలా? నేను పని చేసుకోవద్దా? ఎప్పుడు ఏ ఫైల్ క్లియర్ చేయాలో మాకు తెలుసు అంటూ నోరుపారేసుకున్నారట సదరు అధికారి.కానీ మంత్రి మాత్రం తన సహజ ధోరణిలో సరే సార్. కాస్త త్వరగా క్లియర్ చేయండి అంటూ రిక్వెస్ట్ చేసి ఫోన్ పెట్టేశారట. అయితే ఈ ఫోన్ సంభాషణ సమయంలో ఆ మంత్రి ఫోన్ స్పీకర్ ఆన్ చేసి ఉండటం ఫలితంగా తన అనుచరుల దగ్గర ఆయన ఇబ్బంది పడాల్సి వచ్చిందని చర్చ జరుగుతోంది. పలువురు ఐఏఎస్‌లు ఇలానే దురుసుగా వ్యవహరిస్తూ..మంత్రులకు ఇబ్బందికరంగా మారుతున్నారట.ఇక ఇంకో సీనియర్ మంత్రి సూచించినా, ఆదేశించినా ఆయన శాఖలో పనిచేసే సీనియర్ ఐఏఎస్ అధికారి కూడా ఫైళ్లనూ.. పనులనూ పెడ చెవిన పెడుతున్నారట. ఆ మంత్రి ఇచ్చిన మౌఖిక ఆదేశాలను అసలే పట్టించుకోవడం లేదట. చివరకు తన దగ్గరకు వచ్చే ఫైల్స్‌ను పరిశీలించాలని ఎండార్స్ చేసి పంపినా పక్కన పడేస్తున్నారట సదరు అధికారి. అంతేకాదు మంత్రి చెప్పిన ఫైల్‌కు వీలైనన్ని కొర్రీలు పెడుతూ అటూ ఇటూ తిప్పుతున్నారన్న చర్చ సాగుతోంది.గతంలో అనేక ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసినా..ఇలాంటి అధికారిని మాత్రం చూడలేదని గొణుక్కుంటున్నారట సదరు అమాత్యులు. ఇక ఓ మహిళా మంత్రికి కూడా ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతున్నాయట. ఆ మంత్రి ఇచ్చిన ఆదేశాలను మహిళా సాధికారత కోసం పనిచేసే ఓ ఐఏఎస్ అధికారిణి ఏ మాత్రం పట్టించుకోవడం లేదట. దీంతో సదరు మహిళా మంత్రి ఆ ఐఏఎస్ అధికారిణికి పనులు చెప్పాలంటేనే ఆలోచిస్తున్నారట. ఇలా ముగ్గురు మంత్రులే కాదు..పలువురు మినిస్టర్లు కూడా ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారట. తమ శాఖల ఉన్నతాధికారుల తీరును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.


## రక్తం దానం చేయండి-ప్రాణదాతలు కండి

### -నేడు జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం




మనిషి రక్తం అమూల్యమైనది. ఎందుకంటే రక్తానికి ప్రత్యామ్నాయం లేదు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరక్క దేశంలో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లే. ఈ రక్తంలో గ్రూపులు ఉన్నాయి గానీ.. రక్తానికి ప్రాంతాలు లేవు, కులమత భేదాలు లేవు. సమైక్య భావనను ఈ రక్తం పూర్తిస్థాయిలో చూపిస్తుంది. ఎవరెక్కడివారైనా.. గ్రూపు సరిపోతే చాలు, భేషుగ్గా ఆ రక్తం ఎక్కించుకోవచ్చు.మన దేశంలో నాలుగు కోట్ల యూనిట్ల రక్తం అవసరం కాగా.. కేవలం 40 లక్షల యూనిట్లే అందుబాటులో ఉంది. మిగతా దేశాలతో చూస్తే మన దేశంలో స్వచ్ఛందంగా రక్తం దానం చేసేవారి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడున్న పరిస్థితిలో దేశంలో డిమాండుకు తగినంత రక్తం అందుబాటులో లేదు. ఇక మన రాష్ట్రం విషయానికొస్తే... రాష్ట్ర జనాభాలో ఒక్క శాతం మంది సంవత్సరానికి ఒకసారి రక్తం దానం చేసినా రక్తం కొరత తీరుతుందంటున్నారు వైద్యులు.మన దేశంలో జాతీయ స్వచ్ఛంద రక్త దాన దినోత్సవం 1975 నుంచి ప్రారంభమైంది. అయితే రక్తదానంపై ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తే... ఆశించిన స్థాయిలో దాతలు ముందుకొస్తారని వైద్యులు అంటున్నారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం ను ప్రతి సంవత్సరం అక్టోబరు 1 న జరుపుకుంటారు. 1975లో స్వరూప కృష్ణన్, డాక్టర్ జె.జి జోలీల చొరవతో ఈ పద్ధతి ప్రారంభమయింది. ఈ రోజున ప్రత్యేకంగా రక్తదానంపై కొన్ని కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు రక్తదానం యొక్క ఆవశ్యకత గురించి తెలియచేస్తూ వారు రక్తదానం చేసేలా వారిలో చైతన్యాన్ని కలిగిస్తారు.

## నేడు ప్రపంచ శాకాహార దినోత్సవం




ప్రపంచ శాకాహార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబరు 1న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. మూగజీవాలపై మానవ ప్రేమను ప్రోత్సహించి, పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడేదిశగా ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవం నిర్వహించబడుతోంది. ప్రపంచవ్యాప్తంగా శాకాహారులను ఒక వేదికపైకి తీసుకువచ్చేందుకు 1970లలో ఉత్తర అమెరికా శాకాహార సొసైటీ ఏర్పడింది. 1977లో తొలిసారిగా అమెరికాలో ఈ దినోత్సవాన్ని ప్రారంభించగా,1978లో అంతర్జాతీయ శాకాహారం యూనియన్ ఆమోదించింది. ప్రపంచ శాకాహారం దినోత్సవం సందర్భంగా అక్టోబరు నెల శాకాహార అవగాహన నెలగా ప్రారంభిమై, నవంబరు 1న ప్రపంచ వేగన్ దినోత్సవంతో ముగుస్తుంది. శాకాహార పద్ధతులు, ప్రయోజనాలను ప్రోత్సహించడానికి స్థానిక, ప్రాంతీయ, జాతీయ సమూహాలు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తాయి.శాకాహారం ప్రాముఖ్యతను తెలిపేందుకు, అవగాహన కలిగించేందుకు వివిధ దినోత్సవాలు కూడా ఉన్నాయి.

## గోదావరి వరదలపై అధికార యంత్రాంగం అప్రమత్తం

**ఏలూరు** గోదావరి వరద ఉధృతి దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. ముంపు ప్రాంతాల్లో ప్రజల తరలింపునకు బోట్లు, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని కలెక్టర్ వెట్రి సెల్వీ ఆదేశించారు. దిగువ ప్రాంత ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ప్రజలెవరూ నదిలోకి వెళ్లొద్దు.. ఈత, చేపలు పట్టడం వంటివి చేయవద్దు. వరద ముంపు ప్రాంతాల ప్రజలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని అన్నారు.

# ఉగ్రరూపం దుష్టశిక్షణకు ప్రతీక మహఅసాసుర మర్ధిని అవతారం



శరన్నవరాత్రులలో తొమ్మిదో రోజు చాలా ప్రత్యేకమైనది. శరన్నవరాత్రుల్లో తొమ్మిదవ రోజైన నేడు మహిషాసుర మర్ధిని అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తున్నారు. మహిసాసురమర్ధిని అవతారం దుర్గాదేవి యొక్క ఉగ్ర రూపం, దుష్ట శిక్షణకు ప్రతీక. తొమ్మిది రోజుల పాటు మహిషాసురుడితో యుద్ధం చేసిన తర్వాత రాక్షసుడిని సంహరించిన ఆశ్వయుజ శుద్ధ నవమిని మహార్ణవమిగా జరుపుకుంటారు. ఈ రోజు అమ్మవారిని త్రిశూలం, అభయముద్రతో సింహవాహినిగా అలంకరించి పూజిస్తారు.

### మహిషాసుర మర్ధిని అవతారం విశిష్టత

దుర్గాదేవిని శ్రీ మహిషాసుర మర్ధినిగా అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఇది దుర్గాదేవి యొక్క అత్యంత ఉగ్ర అవతారం (మంటల రూపం) గా పరిగణించబడుతుంది. అమ్మవారు నవమి నాడు మహిషను వధించినందున దీనిని మహర్నవమి అంటారు. చండీ సప్తశతిలో శ్రీ మహాలక్ష్మి దేవి అష్టదశ భుజాలు (పద్దెనిమిది చేతులు) తో మహిషాసురుడిని చంపి, ఇంద్రకీలాద్రి వద్ద అదే రూపంలో వ్యక్తమైనట్లు పురా మరియు తరువాత తర్వాత, ఆమె కనక దుర్గగ ప్రసిద్ధి చెందింది. ఆమె చేతిలో త్రిశూలం, త్రిశూలం పట్టుకుని, సింహాన్ని స్వారీ చేస్తుంది. ఈ రూపంలో మహిషాసుర మర్ధిని బ్రహ్మ, విష్ణు మరియు మహేశ్వరుడి శక్తులను కలిగి ఉండి వివిధ రకాల ఆయుధాలతో తొమ్మిది రోజులు తీవ్రంగా పోరాడారు.

పురాణాల ప్రకారం, రాక్షసుల రాజు మహిషాసురుడు ఇంద్రుడిని ఓడించి, అందరినీ హింసించడం ప్రారంభించాడు. దేవతలందరూ బ్రహ్మతో పాటు శివుడు మరియు కేశవుడి వద్దకు మహిషాసురుడి హింసల నుండి వారిని విడిపించమని చెప్పారు. కోపంతో ఉన్న దేవతలందరి నుండి ఒక పెద్ద కాంతి కిరణం ఉద్భవించి స్త్రీ రూపాన్ని తీసుకుంది. దేవతలు చాలా సంతోషించి, వారి శక్తివంతమైన దైవిక ఆయుధాల శక్తులను ఆమెకు సమర్పించారు. శివుడు తన త్రిశూలం, వరుణుడు తన శంఖం, యముడు తన ఖడ్గం, సూర్యుడు తన శక్తివంతమైన కాంతి కిరణాల ఉనికి ఆమె జుట్టులో ఉంచాడు. ఆ విధంగా ప్రతి దేవుడు తన శక్తిని ఇచ్చాడు. ఆ శక్తులు సేకరించి, దుర్గాదేవి మహిషాసురుడి యోధులైన చిక్షురుడు, చామరుడు, ఉద్రుడు, భాష్కలు, బిడలుడు ఇతరులను చంపారు. దుర్గాదేవి విజయాన్ని చూసి ఉల్లాసంగా ఉన్న దేవతలు ఆమెను ఎంతో ప్రశంసించారు మరియు దేవత మళ్ళీ ఆహ్లాదకరంగా మారింది. ఆమె తన భక్తులపై తన దయగల, చూపులను కురిపించింది.



**రవికుమార్ సంతోజు**
**బడంగ్ పేట్. రంగారెడ్డి (జిల్లా)**

# గమనం- మననం- విజయం

## అలుపెరగని ప్రజా రవాణా సంస్థలో.. ముగిసిన నాలుగేళ్ల పయనం!!






ప్రజ ప్రశ్న ప్రతినిధి,హైదరాబాద్: ప్రియమైన టీజీఎస్ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు!! నేను తేది 03.09.2021 నాడు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆర్టీసీకి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించాను. మీ అందరి సహాయ సహకారాల వల్ల నాలుగేళ్లకు పైగా ఈ పోస్టింగ్లో కొనసాగాను. నేను బాధ్యతలు స్వీకరించేనాటికి సంస్థ చాలా కష్టకాలంలో ఉంది. ఆ సమయంలో ఆర్థిక లోటుతో సంస్థ మనుగడ ఉంటుందా? లేదా? అనే భయం అందరిలోనూ గూడుకట్టుకుని ఉంది.అలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి సంస్థను బయటికి తీసుకువచ్చేందుకు అందరి అభిప్రాయాలు, సూచనలను పరిగణలోకి తీసుకుని.. ఉన్నతాధికారులు, ఆర్థిక నిపుణులతో చర్చించాం. అనేక మేధోమథన సదస్సులు నిర్వహించి.. ప్రతి ఉద్యోగిని సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేశాం. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్లాం. 'కృషితో నాస్తి దుర్భిక్షం' అన్న నానుడిని అందరం కలిసి నిరూపించాం. ఈ నాలుగేళ్లు అనేక ఒడిదొడుకులతో మన ప్రయాణం సాగినప్పటికీ.. మీ అందరి సంపూర్ణ మద్దతుతో సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చగలిగాము. మీ సహకారంతో అనేక కీలక సంస్కరణలను అమలు చేశాం. పాత బస్సులను కొత్త బస్సులతో రిప్లేస్ చేయడం, ఏడాదికి రూ.9000 కోట్లకు పైగా రాబడి సాధించడం, కార్పొరేట్కు దీటుగా తార్నాక ఆస్పత్రిని తీర్చిదిద్దడం, గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ల నిర్వహణ, శిక్షణ కార్యక్రమాల ద్వారా మిమ్మల్ని సాధికారత చేయడం వంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టాం. మీ అందరి కృషి, పట్టుదలతో పాటు నిబద్ధత, అంకితభావంతో పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని నేను గర్వంగా చెబుతున్నాను.గత నాలుగేళ్ల కాలంలో ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటూనే.. ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగింది. మీ అందరికీ తెలుసు.. నేను మొదట మీకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల 1వ తేదిన జీతాలు ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న, 2017కు సంబంధించిన 21 శాతం ఫిట్మెంట్ను ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రకటించి.. ఇచ్చాం. పెండింగ్ లో ఉన్న డీఏలన్నింటినీ దశల వారీగా చెల్లించాం. సంస్థకు సేవలు అందించి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన, మెడికల్ అన్ ఫిట్ అయిన 2 వేల మంది ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించాం. సీనియారిటీ ప్రకారం అధికారులు, ఉద్యోగులందరికీ పదోన్నతులు ఇచ్చాం. ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు రూ.కోటి ప్రమాద బీమాను అందజేస్తున్నాం. నేను బాధ్యతలు స్వీకరించిన తర్వాత పదవీ విరమణ పొందిన ప్రతి ఉద్యోగిని గౌరవ ప్రదంగా సంస్థ తరపున వీడ్కోలు పలుకుతున్నాం. ప్రతి నెల విధిగా ఉద్యోగ విరమణ కార్యక్రమాలను నిర్వహించాం. ప్రస్తుతం ఈ పద్ధతి సంస్థ సంప్రదాయంగా మారింది.



ముఖ్యంగా ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుందని భావించి.. నాలుగేళ్లలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ను మూడు సార్లు నిర్వహించాం. 44 వేల ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్స్ను రూపొందించాం. ఉద్యోగుల జీవిత భాగస్వాములకు వైద్య పరీక్షలు చేయించాం. ఈ ఛాలెంజ్లో వైద్య పరీక్షలు చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యలున్న సుమారు 1000 మంది ఉద్యోగుల, వారి జీవిత భాగస్వాముల ప్రాణాలను కాపాడుకున్నాం. తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిని కార్పొరేట్ హాస్పిటల్స్ కు ధీటుగా రూపొందించుకుని.. ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నాం. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసుకుని సమాజ సేవలో 'మేము సైతం' అంటూ నిరూపించుకున్నాం.ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రకటించిన 48 గంటల్లో మనం అమలు చేశాం. ప్రతి రోజు సగటున 35 లక్షల మంది మహిళలు ఈ స్కీమ్ ను వినియోగించుకుంటున్నారు. ప్రయాణికులను క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడంలో ప్రతి ఒక్క సిబ్బంది కృషి ఉంది.ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల సహకారంతో ఆర్టీసీ తిరిగి తన కాళ్లపై తాను నిలబడేలా కృషి చేశాం. సంస్థ ప్రకటించిన ప్రతి ఛాలెంజ్ ను విజయవంతం చేశాం. ఈ మహాయజ్ఞంలో నాతో కలిసి పనిచేసిన ప్రతి అధికారికి, ఉద్యోగికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిజేస్తున్నాను. గతంలోనూ మీరే సంస్థలో విధులు నిర్వర్తించారు. అప్పుడు ఇప్పుడూ సంస్థలో ఎంత తేడా వచ్చిందో మీకు తెలియనిది కాదు.ముఖ్యంగా మీ అందరికీ తెలియజేసేది ఏమిటంటే.. ఒక మహాకవి చెప్పినట్లుగా 'ఎవరో వస్తారని, ఎదో చేస్తారని, ఎదురుచూసి మోసపోకుమా' అన్నది నిజం. సంస్థలోని ప్రతి ఉద్యోగి కూడా ఈ సంస్థ నాది అనే భావనతో శక్తివంచన లేకుండా అంకితభావంతో ప్రతి క్షణాన్ని ఒక సవాల్ గా తీసుకుని ముందుకెళ్లాలి. ప్రయాణికులకు మరింతగా మెరుగైన, నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలు పొందినట్లైతే, సంస్థ రాబోయే కాలంలో ఎంతో వృద్ధి చెందుతుందనే నమ్మకం నాకుంది. 'ప్రయాణికులే మన సంస్థకు దేవుళ్లు' అనే విషయం ఎప్పుడు మన హృదయాల్లో నాటుకుపోవాలి. ప్రయాణికుల పట్ల చాలా గౌరవంతో మెలగాలి.చివరగా.. ఆర్టీసీకి పరిమిత కాలంలో అపరిమిత పేరు ప్రతిష్ఠలు దక్కడంలో మనమంతా చేయి చేయి కలిపి పనిచేశాం. భవిష్యత్లోనూ మీరంతా ఇలానే పనిచేస్తూ దేశంలోనే అత్యున్నత రవాణా సంస్థగా.. మన టీజీఎస్ఆర్టీసీని నిలబెడతారని ఆశిస్తున్నాను. ఆర్టీసీతో నాలుగేళ్ల ఈ పయనం నాకెంతో సంతృప్తిని ఇచ్చింది. భవిష్యత్లో నేను ఎక్కడ ఉన్నా ప్రజా రవాణా వ్యవస్థవ్యవస్థకు, ఈ గొప్ప సంస్థకు నా మద్దతు కొనసాగుతుంది. ప్రజలకు రవాణా సేవలందించే ఈ గొప్ప సంస్థలో వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నాకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ..

**మీ.. వీసీ సజ్జనర్, ఐపీఎస్, అదనపు డీజీపీ**

### మద్యం మత్తులో ఆర్టీసీ బస్సులో

## మహిళా హల్ చల్

కొత్తగూడెం,: కొత్తగూడెంలో మంగళవారం, డీలక్స్ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ, ఆధార్ కార్డు చూపిస్తూ టికెట్ కొట్టమని కండక్టర్తో గొడవకు దిగింది. ఆధార్ కార్డు చెల్లదని కండక్టర్ చెప్పడంతో, ఆమె మద్యం మత్తులో బూతులు తిడుతూ బస్సు ఎదురుగా కూర్చొని వీరంగం సృష్టించింది. దీంతో బస్సును ఆపి ఆమెను కిందకు దించగా, రోడ్డుపై బస్సుకు అడ్డంగా పడుకుని అరుపులు కేకలు పెట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని స్టేషన్కు తరలించారు.

### 5న సీపీఐ శత వసంతాల

## సభ సన్నాహాక సమావేశం



ఖమ్మం,: కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) శత వసంతాల ముగింపు సభ డిసెంబర్లో ఖమ్మం జిల్లా కేంద్రంగా జరగనుంది. దీనికి సన్నాహకంగా అక్టోబర్ 5న ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్స్లో ఒక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు ఎస్. కే. సాబీర్ పాషా, దండి సురేష్ తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షత వహించనుండగా, జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, బినాయ్ విశ్వం, కె. నారాయణ, అజీజ్ పాషా, పువ్వాడ నాగేశ్వరరావు, చాడ వెంకటరెడ్డి వంటి ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు.

### సత్తుపల్లి నుండి హైదరాబాద్కు

## సూపర్ లగ్జరీ బస్సు నడపాలని వినతి

సత్తుపల్లి, సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునీతకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు. వేంసూరు మండలంలోని అడసర్లపాడు, మొద్దులుగూడెం, కుంచపర్తి, సత్యనారాయణపురం, బీరాపల్లి, అమ్మపాలెం, వెంకటాపురం, మర్లపాడు, లింగపాలెం గ్రామాలను కలుపుకుంటూ, హైదరాబాద్లోని మియాపూర్ ఏరియా వరకు సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్ నడపాలని వారు కోరారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో అట్లూరి సత్యనారాయణరెడ్డి, పుచ్చకాయల కాంతారెడ్డి, గోదా శ్రీకాంత్, రావి సత్యనారాయణలు ఉన్నారు.

## రంగశాయిపేటలో రావణవధ కు ఏర్పాట్లు పూర్తి

వరంగల్ : విజయదశమి పండుగ సందర్భంగా అక్టోబర్ 2వ తేదీ గురువారం సాయంత్రం రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో రావణవద కార్యక్రమాన్ని నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ తెలిపారు. మంగళవారం మహంకాళి గుడి ఆవరణలో ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి ఆయన కరపత్రాలను ఆవిష్కరించారు.

### స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి

## 50 కోట్ల నిధులు

స్టేషన్ఘన్పూర్,: స్టేషన్ ఘణపూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమది చేతల ప్రభుత్వం అని, తాను హామీ ఇచ్చిన విధంగా నిధులు కూడా మంజూరు చేయించినట్లు తెలిపారు.

### గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు

## మైస నాగయ్య అమ్మవారికి పూజలు



మహబూబాబాద్,: మహబూబాబాద్ పట్టణంలోని హనుమంతుని గడ్డ గంగపుత్ర భవనంలో భీష్మ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య మంగళవారం పాల్గొన్నారు. ఆయన 11 రోజుల పాటు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని, గంగపుత్రులపై అమ్మవారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని మనసారా వేడుకున్నారు. గంగపుత్ర సమాజానికి దసరా పండుగ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.

### జనగాం: మున్సిపాలిటీల పరిధిలో

## కోడ్ అమల్లో ఉండదు

జనగామ, : స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, అయితే మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల కోడ్ ఉండదని జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ భాష మంగళవారం స్పష్టం చేశారు. రెండు విడతల్లో జరిగే ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని పాటించాలని, కోడ్ అమల్లో ఉన్నందున సమావేశాలు, సభలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు.

# అంబరాన్ని అంటిన బతకమ్మ సంబరాలు

**గోపనపల్లి, నల్లగండ్లలో బీసీ యువగలం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నిరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన మహిళలు, యువతులు**



శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్) గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామ ఈదమ్మ ఆలయంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బిసి యువగళం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరుడు కిరణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే నల్లగండ్ల గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లోనూ కిరణ్ కుమార్ ముదిరాజ్ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు శ్యామల, కాంగ్రెస్ నాయకులు బాల్రాజ్ ముదిరాజ్, రేవంత్ ముదిరాజ్, వంశి, ఆదిత్య ముదిరాజ్, భాస్కర్, చరణ్, సూర్య తదితరులు పాల్గొని ఉత్సవాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

# "శ్రీ నవదుర్గా ఫ్రెండ్స్" సభ్యుల ఆధ్వర్యంలో దుర్గామాత ప్రత్యేక పూజలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని భవాని నగర్ లో "శ్రీ నవదుర్గా ఫ్రెండ్స్" సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరిన దుర్గామాత కు దుర్గాష్టమి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం అభిషేకం, కుంకుమార్చన, పారాయణంతో ప్రారంభమైన వేడుకల్లో బోనాలు సమర్పించి, వివిధ రకాల హారతులు అర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శనం పొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నవదుర్గ ఫ్రెండ్స్ సభ్యులు మాట్లాడుతూ, "అమ్మవారి దర్శనం, భక్తుల ఆరాధనతో ఉత్సవం మరింత పవిత్రంగా, ఆనందంగా మారింది. ప్రతి సంవత్సరం ఇలాగే ఉత్సాహంగా జరుపుకోవడం సమాజానికి సాంప్రదాయ పరిరక్షణగా ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ రాంనగర్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**సంస్కృతిని ప్రతిబింబించేలా పూల పండుగ**

**ఆటపాటలతో మహిళలు, యువతుల సందడి**



కరీంనగర్(ప్రశ్న న్యూస్)కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ విద్యా నగర్ రాం నగర్ రోడ్డు నెంబర్ 7 లో నాగమల్ల వసంత గృహంలో బతుకమ్మ



పండుగ సంబరాన్ని అంబరాన్నంటేలా చేసుకున్నారు సప్త వర్ణాలు పులుముకున్న తీరొక్క పూలను సేకరించిన మహిళలు ఆకర్షణీయంగా రంగులు అద్దడంతో మరింత శోభను సంతరించుకున్నది.సద్దుల బతుకమ్మ పండుగకు కుటింబీకులు బంధువులు ఇరుగుపొరుగు మహిళలు రంగుల పూలను వరుసగా పేర్చి గౌరమ్మను ప్రతిష్ఠించి మది నిండా తలుస్తూ భక్తి శ్రద్ధలతో బతుకమ్మకు పూజలు చేశారు. బతుకమ్మలను తలపై పెట్టుకొని బతుకమ్మ ఘాట్ వద్దకు నాగమల్ల వసంత అక్షిత ముక్క సరోజ అల్లాడి హాసిని దివ్య లు పయనమయ్యారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో.., చిత్తూ చిత్తూల బొమ్మ.. అంటూ మహిళలు, యువతులు పాటలు పాడుతూ సందడి చేశారు.మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చి వెళ్లి రావమ్మా అంటూ వీడ్కోలు పలికారు. వాయినాలు ఇచ్చి పుచ్చుకొని వెంట తెచ్చిన సిద్దు పిండి తీపి పదార్థాలను పంచుకొని ఇంటి దారి పట్టారు.

# మహర్నవమి (మానయి) రోజున ఆయుధ పూజ

## ఆయుధ పూజకు సిద్ధమైన పూర్వపు ఆయుధాలు




బాల్కొండ(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లాలో పూర్వం బాల్కొండ సామ్రాజ్యం లో శ్రీ సోమ క్షత్రియులు యుద్ధాల్లో వాడిన ఆయుధాలు బుధవారం ఆయుధ పూజకు సిద్ధమైనాయని శ్రీ సోమ క్షత్రియు(నఖాష్) బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు తెలిపారు. మా పూర్వికులైన కీ,శే,బి. పెద్ద నర్సిగ%శీ%, బి.నడిపి నరసింహులు, బి. లింబన్నల, బి. దేవన్న, కుటుంబాల పూర్వం యుద్ధాల్లో ఉప యోగించిన ఆయుధాలైన కత్తి, డాలు, బరిసే, ఇతర ఆయుధాలు సంవత్సరాల నుండి తొమ్మిది తరాలకు చెందిన శ్రీ సోమ క్షత్రియులమైన మేము ఆనాటి నుండి నేటికీ మా ఆయుధాలను ప్రత్యేక తెల్లని గుడ్డతో పూజ గదిలో భద్రపరుస్తూ ఉన్నామని, దీనితోపాటు మా ఆరాధ్య కులదైవమైన శ్రీ నిమిషాంబ దేవి పటాన్ని కీ, శే, బి. చౌదరి దేవన్న, నవరాత్రుల్లో మానాయి రోజు మా వంశంలో ప్రతి సంవత్సర%శీ% నూతనంగా పెళ్ళైన నవ దంపతులు మనాయి రోజు మడి కట్టుకొని మా ఆయుధాల పెట్టెను అమ్మ వారి



పటాన్ని బయటకు తీసి గంధం,పసుపు, కుంకుమ తో అలంకరించి సూర్యాస్తమ%శీ% కాగానే ఆయుధాలు అమ్మ



వారి పటాన్ని అలంకరించి బలి కొట్టిన తర్వాత మా వంశంలోని అందరు దసరా పండుగకు కొనుగోలు చేసుకున్న నూతన వస్త్రములు ఈ ఆయుధ పూజా వద్ద ప్రత్యేకమైన స్థలములో ఉంచూ తామని, అనంతరం నైవేద్యం సిద్ధం చేసి గ్రామ పురోహితులు శ్రీ శ్రీ గణేష్ జోషి ప్రత్యేకమైన మంత్రోచ్చారాణాలతో ఆయుధ పూజతో పాటు అమ్మవారి పూజలు నిర్వహిస్తారు.ఇలా ఆయుధ పూజా అనంతరం పూజలో



ఉంచిన ప్రసాదాన్ని సామూహికంగా అందరూ స్వీకరిస్తారు. అనంతరం రాత్రి 12 తర్వాత ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోతారు.ఇది ఒక ఘట్టం కాగా రెండవ ఘట్టంలో దసరా రోజు ఆయుధ పూజా గదిలో ఉంచిన నూతన వస్త్రములు ధరించి అందరూ జమ్మి చెట్టు వద్దకు చేరుకుని పూజలు చేసిన అనంతరం రాత్రి భోజనాల అనంతరం దసరా రోజు అర్ధరాత్రి అందరూ ఆయుధ పూజ మందిరం వద్దకు చేరుకొని ఆయుధాలను శుభ్రం చేసి ప్రత్యేకమైన గుడ్డతోపాటు తెల్లని వస్త్రం తో పాటు పెట్టిలో అమ్మవారి ఫోటోలు యధావిధిగా పెట్టెలో భద్ర పరచడంతో ఇలా ఆయుధ పూజ ముగుస్తుంది.ఇది మా పూర్వ అల్లకొండ శ్రీ సోమక్షత్రియ నాఖాష్ వారి ఘనత ఇలా ప్రతి సంవత్సరము మానాయి రోజు ఆయుధ పూజా కార్యక్రమం జరుగుతూ ఉంటుంది. ప్రస్తుతం ఉన్న ఆయుధాలు మాత్రమే ఉన్నాయని ఆయుధాలు భద్రపరిచిన పూజా మందిరంలో ప్రతిరోజు అర్ధ రాత్రులు గజ్జల చప్పుడు వినిపిస్తూ ఉంటుంది. ఇలాంటి శబ్దాలు కేవలము తల్లి గర్భం నుండి ఎవరైనా ఎదురుకాళ్ళతో పుట్టిన వారికి మాత్రమే ఈ గజ్జల చప్పుడు వినిపిస్తుందని నర్సింగ్ రావు వివరించారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



అత్మకూరు (ప్రశ్న న్యూస్) తెలంగాణ సంస్కృతికి, సంప్రధాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండగ వేడకలతో నీరుకుళ్ళ గ్రామంలోని బతుకమ్మ ప్రాంగణం సందడిగా మారింది. హన్మకొండ



జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని నీరుకుళ్ళ గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలను ఆహ్లాదకర వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూవులతో పేర్చిన బతకమ్మలతో మహిళలు బతుకమ్మ ఘాట్ కు చేరుకొని బతుకమ్మ పాటలతో లయబద్ధంగా ఆడుతు పాడుతు సందడి చేసారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిభింభమైన వెయ్యేళ్ళ చరిత్ర గల బతుకమ్మను మహిళలు తమ ఇంటి దేవతగా పూజించి రెట్టించిన ఉత్సాహంతో ఆడిపాడి సహజసిద్ధంగా ఏర్పడిన కొలనులో నిమ్మజ్జనం చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా పాల్గోన్న కుడా చైర్మెన్ ఎనగల వెంకట్రామ్ రెడ్డి ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేసి మహిళలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని వేడుకలను విజయవంతం చేసారు. బతుకమ్మ వేడుకల సందర్బంగా బతుకమ్మ ఘాట్ వద్ద మహళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టవంతంగా అన్ని ఏర్పాట్లు చేసారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

- ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో
- గ్రామపంచాయతీ ఎన్నికలు రెండో, మూడో విడతలలో నిర్వహణ
- జిల్లా కలెక్టర్ : హరిత



సిరిసిల్ల / వేములవాడ.(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ను జిల్లా కలెక్టర్ హరిత విడుదల చేశారు.మొత్తం స్థానాలు: ఎంపీటీసీ – 123, జడ్పీటీసీ – 12, జీపీ – 260, వార్డులు – 2268 కాగా

### మొదటి విడత

స్థానాలు: 65,పోలింగ్ కేంద్రాలు: 377,మండలాలు: బోయినిపల్లి,చందుర్తి,రుద్రంగి, వేములవాడ అర్బన్,వేములవాడ రూరల్, కొనరావుపేట,ఇల్లంతకుంట మండలాలు.

### రెండో విడత

స్థానాలు: 58,పోలింగ్ కేంద్రాలు: 332,గ్రామ పంచాయతీలు: 137, వార్డులు: 1188,మండలాలు: తంగళ్ళపల్లి,ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి,ముస్తాబాద్, గంభీరావుపేట మండలాలు.

### మూడో విడత

గ్రామ పంచాయతీలు: 123,వార్డులు: 1080,మండలాలు: వేములవాడ అర్బన్,వేములవాడ రూరల్, రుద్రంగి,చందుర్తి,బోయినిపల్లి, వీర్నపల్లి,ఎల్లారెడ్డిపేట మండలాలలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ హరిత వెల్లడించారు.

# గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్..!!

## ప్రజల మన్నలను పొందుతున్న లతీఫ్




తల్లాడ, సెప్టెంబర్ 30 (ప్రశ్నన్యూస్) వైరా మండలం కేజీసిరిపురం గ్రామంలో లతీఫ్ అనే ఆటో డ్రైవర్ ఆటో నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తూనే సామాజిక సేవ చేస్తూ గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ ఆటోలో మంగళవారం నాడు పుణ్యపురం గ్రామానికి చెందిన ఎక్కిరాల భవాని అనే గర్భిణీ స్త్రీని టెస్టుల నిమిత్తం వైరా హాస్పిటల్ కి తీసుకువెళ్లి మరల గర్భిణీ స్త్రీ ఇంటి వద్ద దింపి రావడం జరిగినది . ఇలాగే కాకుండా వికలాంగులకు. వృద్ధులకు. ఉచిత ఆటో సర్వీస్ చేస్తూ ఉంటాడు లతీఫ్. మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ పదిమందికి సేవ చేయటంలో అనుభూతి నాకు ఎక్కడ దొరకదు అని లతీఫ్ అన్నారు ఇంత మంచి పనులు చేసేటటువంటి లతీఫ్ కు ప్రజలు అభినందనలు తెలియపరిచారు.

# స్థానిక ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్లు

## కుర్ణం శ్రీనివాస్ యువత ప్రశంసలు

పరకాల, : మానూరు మండలంలో స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ, జడ్పీటీసీ గ్రామాల్లో సర్పంచ్‌లకు ఎస్సీ రిజర్వేషన్లు కల్పించినందుకు కుర్ణం శ్రీనివాస్ యువ నాయకులు మంగళవారం ప్రశంసించారు. సుమారు 5 గ్రామాలకు ఎస్సీలకు కేటాయించడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. దీనికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారికి, ఎంపి సురేష్ కుమార్ సెట్కార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుధ పూజ

సంగారెడ్డి, : విజయదశమి పండుగ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయుధ పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. జిల్లా పోలీసు అధికారి (ఎస్పీ) పరితోష్ పంకజ్ నేతృత్వంలో పోలీసుల ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు కూడా పాల్గొన్నారు.

# అతిమాలలో భారీ వర్షం

## పంట నష్టంతో రైతులు ఆవేదన

నారాయణఖేడ్, : మానూరు మండలంలోని అతిమాల గ్రామంలో గత రెండు మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పత్తి, చెరుకు పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయంపైనే ఆధారపడిన తమకు ఈ నష్టం తీరని లోటు అని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# తోర్నాల్ గ్రామంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఆందోల్,: గత వారం కురిసిన భారీ వర్షాల కారణంగా మనూర్ మండలం, తోర్నాల్ గ్రామంలోకి వాగు నీరు చేరింది. ఈ నేపథ్యంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి గ్రామాన్ని సందర్శించి, వాగు వచ్చిన ప్రాంతాన్ని పరిశీలించారు. వరద నీరు ఊర్లోకి రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. వర్షానికి కూలిపోయిన ఇళ్లను పరిశీలించి, బాధితులకు తగిన ప్రభుత్వ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# బైక్‌లో దూరిన పాము.. తృటిలో తప్పిన ప్రమాదం

హుస్నాబాద్, : హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఒక బైక్‌లో దూరిన పామును చూసి వాహనదారులు భయపడ్డారు. అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇటీవల కాలంలో బైకుల్లో పాములు కనిపించడం పెరుగుతోంది. వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు, బైక్ సీటు కింద పరిశీలించి వాహనాలు నడపాలని పలువురు సూచిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తున్నారు.

# ఇడ్లీలు... అక్కడ వేడిగా ఇక్కడ చల్లగా



ధనుష్ ఇడ్లి కొట్టు విడుదలవుతోంది. తెలుగులో సౌండ్ లేదు. మొన్న హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేసుకున్నప్పటికీ కరూర్ విషాదంలో నలభై మంది ప్రాణాలు కోల్పోవడంతో దానికి నివాళిగా రద్దు చేసిన సంగతి తెలిసిందే. టైం తక్కువగా ఉండటంతో మళ్ళీ ప్రమోషన్లు చేసే అవకాశం లేకపోయింది. మాములుగా ధనుష్ తెలుగు వెర్షన్ మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తాడు. సార్, రాయన్, కుబేర టైంలో చాలా యాక్టివ్ గా పబ్లిసిటీ చేసుకున్నాడు. కానీ ఇడ్లి కొట్టు విషయంలో ఆ ఛాన్స్ దొరకడం లేదు. దీంతో ఏపీ తెలంగాణ జనాల్లో పెద్దగా బజ్ కనిపించడం లేదు. ఆన్ లైన్ అడ్వాన్స్ బుకింగ్స్ నామమాత్రంగా ఉన్నాయి. తమిళనాడులో ఇడ్లి కడైగా విడుదలవుతున్న ఈ ఎమోషనల్ డ్రామాకు ముందస్తు టికెట్ల అమ్మకాలు బాగానే ఊపందుకుంటున్నాయి. సగటున గంటకు పదిహేను వందల నుంచి రెండు వేల దాకా టికెట్లు అమ్ముడుపోవడం మంచిదే. కానీ తెలుగులో కనీసం ట్రెండింగ్ లోకి రాలేదు. నేటివిటీ సమస్య వల్ల టాలీవుడ్ జనాలు వేగంగా కనెక్ట్ కాలేకపోతున్నారనేది సోషల్ మీడియా ట్రెండ్స్ ని బట్టి చెప్పొచ్చు. కథంతా అరటిపండు వలిచినట్టు చెప్పేయడంతో టాక్ వచ్చాక చూద్దాం లెమ్మనే జనాలు ఎక్కువగా ఉంటారు. పైగా ఒక రోజు గ్యాప్ తో కాంతార చాప్టర్ 1 రిలీజ్ కానుండటం కర్ణాటక, ఏపీ, తెలంగాణలో ప్రభావం చూపిస్తోంది. స్వీయ దర్శకత్వంలో ఇడ్లి కొట్టు తీసిన ధనుష్ ఈసారి కమర్షియల్ ఫార్ములాకు దూరంగా ఉన్నాడు. పల్లెటూరు, ఇడ్లిలు అమ్ముకునే ఒక చిన్న కుటుంబం, అందమైన భావోద్వేగాలు, గ్రామీణ మట్టి వాసన, కల్లాకపటం లేని అనుబంధాలు ఇలా పూర్తిగా క్లాస్ సైడ్ వెళ్ళిపోయాడు.

## హీటు పెంచిన పూనమ్ కౌర్ తాజా ట్వీట్ ..

# బాలయ్యపై పొగడ్తలు, మెగా ఫ్యాన్స్ ఫైర్!

సినిమాల కంటే సోషల్ మీడియా వ్యాఖ్యలతో ఎక్కువగా హాట్ టాపిక్ అవుతూ ఉన్న నటి పూనమ్ కౌర్. తాజాగా మరోసారి వివాదాస్పద ట్వీట్‌తో వార్తల్లోకి ఎక్కింది. ఇటీవలే ఓజీ సినిమాను ప్రశంసించిన ప్రముఖులపై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఆమె, ఇప్పుడు నందమూరి బాలకృష్ణ పై ప్రశంసలు కురిపించడంతో కొత్తగా మెగా vs నందమూరి అభిమానుల మధ్య చర్చకి బీజం పడింది. పూనమ్ కౌర్..2024, సెప్టెంబర్ 1న ఓ ట్వీట్ చేస్తూ అందులో 'బాలయ్య పెద్ద వృక్షం లాంటి వారు. అది అన్ని సీజన్లలోనూ మనుషులకి, జంతువులకు నీడనిస్తుంటుంది. ఆదిత్య 369 నుంచి భగవంత్ కేసరి వరకు ఆయన చిన్న పిల్లాడిలా ఉత్సాహంగానే ఉన్నారు. అది ఆయనకు దేవుడు, తండ్రి ఎన్టీఆర్ ఇచ్చిన ఆశీర్వాదం'అంటూ ఆ పోస్ట్‌లో రాసుకొచ్చింది . దానికి పూనమ్.. బాలయ్య పాటకి డ్యాన్స్ చేస్తున్న ఓ వీడియోను కూడా జత చేసింది. ఇందులో 'సమర సింహారెడ్డి' పాటకు ఆమె స్టేజ్ పై డ్యాన్స్ చేస్తుంటే ఉత్సాహంగా వీక్షించాడు బాలయ్య.



# స్టార్ హీరో కూతురు... డైరెక్టర్



సినీ కటుంబాలకు చెందిన వాళ్లు.. ఈ ఇండస్ట్రీని కాదనుకుని వేరే రంగాల వైపు వెళ్లడం ఇప్పుడు అరుదు. ఇక్కడ సక్సెస్ రేట్ చాలా తక్కువైనా సరే.. వారసులు ఇందులోకే వస్తుంటారు. హీరోల కొడుకులు హీరోలవడం చాలా కామన్. ఒకప్పటితో పోలిస్తే అమ్మాయిలు కూడా నటన వైపు ఎక్కువగానే వస్తున్నారు. ఐతే సినిమాకు సంబంధించి అత్యంత కష్టమైన వ్యవహారం అయిన దర్శకత్వం చేయడం అంటే అంత తేలికైన విషయం కాదు.దానికి అసాధారణ నైపుణ్యం ఉండాలి, అలాగే ఎంతో కసరత్తూ చేయాలి. మరి ఆ నైపుణ్యాలు ఉండి, కసరత్తు కూడా చేసినట్లే కనిపిస్తోంది తమిళ స్టార్లు సూర్య, జ్యోతికల ముద్దుల కూతురు దియ. అమ్మా నాన్నల సినీ వారసత్వాన్ని స్వీకరించిన ఈ అమ్మాయి 17 ఏళ్లకే డైరెక్టర్ అయిపోయింది. కాకపోతే తొలి ప్రయత్నంగా ఆమె తీసింది ఫీచర్ ఫిలిం మాత్రం కాదు. అదొక డాక్యుమెంట్ డ్రామా.'లీడింగ్ లైట్' పేరుతో 13 నిమిషాల డాక్యుమెంట్ డ్రామాను దియా రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ 24 సినిమా క్రాఫ్ట్‌లోని ఒక ప్రత్యేక విభాగం గురించి కావడం విశేషం. ఒక సినిమా తెరకెక్కడం వెనుక ప్రతి విభాగం కష్టం ఎంతో ఉంటుంది. అందులో లైటింగ్ పాత్ర ఎంతో కీలకం. ఇందులో ఎక్కువగా మగవాళ్లే పని చేస్తారు. ఈ విభాగంలో ముగ్గురు మహిళలు అడుగు పెట్టి ఎలా సక్సెస్ అయ్యారనే పాయింట్ మీద 'లీడింగ్ లైట్' డాక్యుడ్రామాను రూపొందించింది దియా. సూర్య, జ్యోతికల సొంత నిర్మాణ సంస్థ 2డీ ఎంటర్టైన్మెంట్స్ దీన్ని ప్రొడ్యూస్ చేసింది. అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో ఆస్కార్ క్వాలిఫయింగ్ రన్‌లో భాగంగా ఈ డాక్యుమెంటరీని ప్రదర్శించడం విశేషం. అక్కడ దీనికి విమర్శకుల ప్రశంసలు దక్కుతున్నాయి. వచ్చే సంవత్సరానికి అకాడమీ అవార్డుల్లో డాక్యుమెంటరీ విభాగంలో 'లీడింగ్ లైట్' పోటీ పడే అవకాశాలున్నాయి. భవిష్యత్తులో దియా ఫీచర్ ఫిలిం డైరెక్టర్ కావడం లాంఛనమే అంటున్నారు.



## ప్రభాస్ అభిమానులు

# ఫుల్లు హ్యాపీ

ది రాజా సాబ్ ట్రైలర్ చూశాక ప్రభాస్ అభిమానులకు కొండంత ధైర్యం వచ్చింది. తమ హీరోని ఏళ్ళ తరబడి ఎలా చూడాలనుకుంటున్నామో అచ్చంగా అదే తీరులో ఇంకా చెప్పాలంటే అంతకు మించి చూపించిన దర్శకుడు మారుతీకి కృతజ్ఞతలు చెబుతున్న వైనం సోషల్ మీడియాలో కనిపిస్తోంది. బాహుబలి తర్వాత ప్రభాస్ నుంచి అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్ రాలేదు. కల్కి 2898 ఏడి, సలార్ అంత హిట్టయినా అవి సీరియస్ జానర్లే, ఆదిపురుష్, సాహో, రాధే శ్యామ్ ఫలితాల సంగతి పక్కనపెడితే వాటిలో వినోదం పాళ్ళు తక్కువ. అందుకే డార్లింగ్ తన వింటేజ్ నెస్ బయటపెట్టలేకపోయాడు. ఇప్పుడు రాజా సాబ్ రూపంలో ఆ అవకాశం దక్కింది. హారర్, కామెడీ, సస్పెన్స్, థ్రిల్, మాస్ మసాలా, స్పెషల్ సాంగ్స్, మాస్ మూమెంట్స్, గ్లామర్ హీరోయిన్స్ ఒకటా రెండా అన్నీ పెట్టేశారు. కథ పరంగా మరీ గొప్పగా ఉండకపోవచ్చు. ఒక బంగాళా చుట్టూ డ్రామా నడిపించి హీరో గ్యాంగ్ ని అందులో పడేసి, ఒక ఫ్లాష్ బ్యాక్ తో ఇంకో ప్రభాస్ ని ప్రవేశపెట్టి ఇలా ఏదో కొత్తగానే ట్రై చేశారు. స్టోరీ ఎలా ఉన్నా ప్రభాస్ నుంచి ఫ్యాన్స్ కోరుకున్న అంశాలు కనక సరిగ్గా బ్యాలన్స్ అయితే కనకవర్షం ఖాయం. మిర్చి, బుజ్జిగాడు, ఈశ్వర్ నాటి మాస్ ని తవ్వితీయడానికి మారుతీ పడిన కష్టం విజువల్స్ లో కనిపిస్తూనే ఉంది. తెలివిగా మూడు నెలల ముందే ట్రైలర్ రిలీజ్ చేయడం ద్వారా ప్యాన్ ఇండియా సినిమాలకో దారి చూపించిన రాజా సాబ్ బృందం రాబోయే వంద రోజులకు సరిపడా ప్రణాళిక సిద్ధం చేసుకుందట. అసలే సంక్రాంతికి విపరీతమైన పోటీ నెలకొంది. సోలోగా వస్తే ఏ టెన్షన్ ఉండేది కాదు కానీ ప్రభాస్ కు ఈసారి చిరంజీవి, నవీన్ పోలిశెట్టి, రవితేజ, విజయ్, శివ కార్తికేయన్ విపరీతమైన పోటీ ఇవ్వబోతున్నారు. సో రాజా సాబ్ ప్రమోషన్లను ఆషామాషీగా తీసుకోవడానికి లేదు. మారుతీ ఈ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటాడు.

## 'మ్యాంగో పచ్చ' సినిమా

# టీజర్ అప్డేట్ ఇచ్చిన కాజల్




కన్నడ యంగ్ హీరోయిన్ కాజల్ కుందర్ వరుస అవకాశాలు అందుకుంటూ క్రేజీ బ్యూటీగా మారింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'మ్యాంగో పచ్చ' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ మూవీతో కన్నడ స్టా్ర కిచ్చా సుదీప్ మేనల్లుడు సంచిత్ సంజీవ్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఇందులో మాలాశ్రీ, మయూర్ పటేల్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. వివేకా దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రాన్ని సుప్రియాన్వి పిక్చర్స్, కెఆర్‌జి స్టూడియోస్ బ్యానర్స్‌పై కార్తీక్, యోగి రాజ్, సుప్రియాన్వి నిర్మిస్తున్నారు. షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నవంబర్ 5న విడుదల కాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన కాజల్ అప్డేట్స్ రిలీజ్ చేస్తోంది. 'మ్యాంగో పచ్చ' టీజర్ సెప్టెంబర్ 12: 34గంటలకు రాబోతున్నట్లు తెలుపుతూ.. ప్రపంచంలోకి 'మ్యాంగో పచ్చ' మొదటి అడుగు పడబోతోంది. దీనిని కిచ్చా సుదీప్ లాంచ్ చేయనున్నారు అని వెల్లడించింది. దీంతో నెటిజన్లు ఫైర్ ఎమోజీలు షేర్ చేస్తున్నారు.

## సంబరాల ఏటిగట్టు నుంచి

# అప్డేట్..

మెగా హీరో సాయి ధరమ్ తేజ్, ఐశ్వర్య లక్ష్మి జంటగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. ఈ సినిమా సెప్టెంబర్ 25న విడుదల కావాల్సి ఉండగా పలు కారణాల వల్ల వాయిదా పడింది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మూవీ మేకర్స్ వరుస అప్డేట్స్ రిలీజ్ చేస్తూ అంచనాలను పెంచుతున్నారు. తాజాగా, 'సంబరాల ఏటిగట్టు'కు సంబంధించిన అప్డేట్ రాబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. అక్టోబర్ 15న సాయి ధరమ్ తేజ్ పుట్టినరోజు కానుకగా.. అభిమానులకు సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. "అసుర ఆగమనానికి ముహూర్తం ఫిక్స్ అయింది. అభిమానుల కోసం 'సంబరాల ఏటిగట్టు' టీమ్ స్పెషల్‌గా కుక్ చేయబోతున్నారు. ఈ సారి అది మీ అంచనాలను మించి ఉండబోతుంది" అనే క్యాప్షన్ జత చేసి ఆసక్తిని పెంచారు. కాగా.. రోహిత్ కేపీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. ఇందులో టాలీవుడ్ హీరో శ్రీకాంత్ విలన్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



## పోస్టర్‌తో సర్‌ప్రైజ్ ఇచ్చిన

# ప్రశాంత్ వర్మ



టాలీవుడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ 'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు సంపాదించుకున్నాడు. ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలవడంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను కనీవిని ఎరుగని రీతిలో ఆకట్టుకుంది.ప్రస్తుతం ఈ చిత్రానికి సీక్వెల్ తెరకెక్కించే పనిలో ప్రశాంత్ వర్మ ఫుల్ బిజీ అయిపోయారు. దీంతో పాటు ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి మూడీ ప్రాజెక్ట్‌గా ఓ పవర్ ఫుల్ స్టోరీ 'మహాకాళి' కూడా రాబోతుంది. బెంగాల్ సంస్కృతి, సంప్రదాయాల ఆధారం, మతపరమైన గంభీరత, స్థానిక పౌరాణిక చరిత్రలతో అనుసంధానం చేయబడింది. ఇక ఈ మూవీకి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజా అపర్ణ దర్శకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదలవగా.. మంచి రెస్పాన్స్‌ను దక్కించుకుంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న 'మహాకాళి' అప్డేట్స్ కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, ప్రశాంత్ వర్మ ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ ఇచ్చి ప్రేక్షకులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ చిత్రంలో 'ఛావా' విలన్ అక్షయ్‌ఖన్నా నటిస్తున్నట్లు తెలుపుతూ పోస్టర్‌ను కూడా షేర్ చేశారు. ఆయన ఇందులో అశ్వగురు శుక్రచార్యగా నటిస్తున్నట్లు వెల్లడిస్తూ.. "దేవతల నీడలలో..తిరుగుబాటుకు ప్రకాశవంతమైన జ్వాల పెరిగింది" అనే క్యాప్షన్ జత చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ ప్రేక్షకుల్లో అంచనాలను రెట్టింపు చేస్తోంది.

## 'ఆర్యన్' టీజర్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్



కోలీవుడ్ హీరో విష్ణు విశాల్ ఏకంగా ఆరు భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టి ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నాడు. విభిన్న కథలు ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు.విష్ణు విశాల్ నటిస్తున్న సినిమాల్లో 'ఆర్యన్' ఒకటి. ప్రవీణ్ దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీని ఆర్యన్ రమేష్, సుబ్రా సమర్పణలో విష్ణు విశాల్ స్టూడియోస్ నిర్మిస్తోంది. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, వాణి భోజన్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. డైరెక్టర్ సెల్వారాఘవన్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. యాక్షన్ చిత్రంగా తెరకెక్కుతుండగా.. 'ఆర్యన్'లో విష్ణు విశాల్ పవర్ ఫుల్ పోలీస్ అధికారిగా నటిస్తున్నాడు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన టీజర్ సెప్టెంబర్ 30న విడుదల కాబోతున్నట్లు తెలుపుతూ చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా షేర్ చేశారు. ఇక ఇందులో విష్ణు విశాల్ గన్ పట్టుకుని కూర్చొని ఉండగా.. చుట్టూరా మాస్క్ ధరించిన కొంతమంది వ్యక్తులు ఉన్నారు. పోస్టర్‌లో.. "పర్‌ఫెక్ట్ పోలీస్ ఆఫీసర్.. ఓ హత్య కేసులోని నేరగాళ్లను పట్టుకోగలడు. రేపు ఫస్ట్ క్లూ ఇవ్వబోతున్నాం" అని రాసుకొచ్చారు. ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో అక్టోబర్ 31న థియేటర్స్‌లోకి రాబోతుంది.

## విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెల మృతి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మంగళవారం మండల కేంద్రంలో కొల్చారంలో .బాధితుడు ఎండుగుల దుర్గయ్య తనకున్న రెండు గేదెలను మేత కోసం గ్రామ శివారులోని పెరుమాండ్లకుంట వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ గేదెలు మేత మేస్తూ ఉండగా ఎల్ టి లైన్ తెగిపడడంతో గమనించకుండా వెళ్లిన గేదెలు విద్యుత్ షాక్ తో మృత్యువాత పడ్డాయి. ఇది గమనించిన దుర్గయ్య వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరా నిలిపివేసి సంఘటన స్థానానికి చేరుకున్నారు. విద్యుత్ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించారు. లక్ష రూపాయల విలువైన గేదెలు ప్రమాదంలో మరణించాయని నష్టపరిహారం ప్రభుత్వం తరఫునుంచి అందించాలని బాధితుడు దుర్గయ్య కోరారు.

## ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి.

**అమ్మవారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలి.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని మెదక్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోగుల్ షెడ్డులో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వనదుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు చాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వీరి వెంట ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్లు బాలా గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు జగన్, నాయకులు గంగ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, సంజీవ రెడ్డి ,సాయి వర్ధన్ గౌడ్, సామెల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం కోనాపూర్ లో కబడ్డీ గవర్నమెంట్ ప్రారంభించిన

**బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు సంతోష్ రావు**

మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) అంతరించుకుంటున్న దేశీయ క్రీడలైన కబడ్డీ హాకీ వాలీబాల్ లాంటి క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్ యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు సంతోష్ రావు అన్నారు. తన సొంత నిధులతో మంగళవారం కోనాపూర్ లో దసరా పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన కబడ్డీ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. యువత క్రికెట్, సెల్ఫోన్ ల మోజులో పడి దేశీయ క్రీడలైన కబడ్డీ ఆడటం మానివేశారన్నారు. అంతరించిపోతున్న క్రీడల్లో కబడ్డీ చేరకుండా ఉండాలంటే ఇలాంటి క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసమే ప్రతి ఏటా గత నాలుగు సంవత్సరాలుగా కోనాపూర్ లో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నాడు తెలిపారు ఈ కార్యక్రమంలో రంగంపేట పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, గ్రామానికి చెందిన యువజన సంఘాల సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బోయినిపల్లి మండల అభివృద్ధికి నిధులు కేటాయింపుకు భాజపా నేతల వినతి

- కేంద్రమంత్రి బండి హామీ
- కేంద్రమంత్రి బండి సంజయ్ కి దసరా శుభాకాంక్షలు తెలిపిన మండల బీజేపీ శ్రేణులు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల బీజేపీ అధ్యక్షులు ఎడపల్లి పరుశురామ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రజల పక్షాన "దసరా పండుగ" శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. బోయినిపల్లి మండల కేంద్రంతో పాటుగా కొదురుపాక, విలాసాగర్ గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ప్రహరీ గోడలు,అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞపి చేయగా తక్షణమే సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి బండి సంజయ్ త్వరలోనే నిధులు విడుదల చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోభాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి,మండల పూర్వ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, క్యాతం తిరుపతి రెడ్డి, జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, కొండం శ్రీనివాస్ రెడ్డి, మెరుపుల గంగాధర్,భోగోజి గంగాధర్ చారి,మిరియాల శరత్ చంద్రారెడ్డి,సారంపల్లి రాజు, అమిరిశెట్టి గంగయ్య, జనగాం లక్ష్మణ్, కిరణ్ ,వేణు, వినయ్ ,మినుకుల శ్రీనివాస్ , ముసుకు విజయేందర్ రెడ్డి, నడిగొట్టు శ్రీనివాస్, గడ్డమీది నరేష్ , రమేష్, ధర్మేంద్ర, అజయ్, నవీన్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి

# తూ.చ తప్పకుండ పాటించాలి

- కలెక్టర్ సత్యప్రసాద్
- కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్: 9666234383
- ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదు
- రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ప్లెక్సీ బ్యానర్లు తొలగించాలి
- రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుంది






జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి తూ. చ తప్పకుండ పాటించాలన్నారు. రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ప్లెక్సీ బ్యానర్లు తొలగించవలసిందిగా ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు. ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు, గోడ వ్రాతలు, గోడ పత్రికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు. అదేవిధంగా రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా ఎన్నికల సమయంలో జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్:9666234383. అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూ. చ తప్పకుండ పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్, జడ్పీ సీఈఓ గౌతంరెడ్డి, డిపిఓ మదన్మోహన్, డీఎస్పీ రఘుచందర్, సంబంధిత అధికారులు, పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంస్కృతి - సంప్రదాయాల వేడుకలు సమాజానికి ఉత్సాహాన్ని - ఐక్యతను చేకూరుస్తాయి

- శ్రీ ఆంజనేయ కలర్స్ గ్రానైట్ అధినేత
- పాములపర్తి వేణుగోపాల చారి
- దుర్గామాత దర్శనం - రూ.10 వేలు విరాళం అందజేత



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో దేవి ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరిన దుర్గామాతను "శ్రీ ఆంజనేయ కలర్స్ గ్రానైట్" అధినేత పాములపర్తి వేణుగోపాల చారి మంగళవారం దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం పురోహితుడు వేదోక్త ఆశీర్వచనం చేశారు. అనంతరం దేవి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు రూ. 10 వేల నగదు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పాములపర్తి వేణుగోపాల చారి మాట్లాడుతూ, "సంస్కృతి, సంప్రదాయాలతో కూడిన ఉత్సవాలు మన సమాజానికి ఉత్సాహాన్ని, ఐక్యతను కలిగిస్తాయి. యువతరం ఈ వేడుకల్లో భాగస్వామ్యమై భక్తి, సేవా పథంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని,దేవి ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. దుర్గామాత దివ్యాశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు నెలకొలాలని ,ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వారి వెంట దేవి ఉత్సవ కమిటీ సభ్యులు పెంచాల మహేష్, ఆకుల కరుణాకర్, తదితరులు ఉన్నారు.

## సద్దుల బతుకమ్మ పండుగలో భాగస్వామ్యులైన అనుమల్ల చంద్రమౌళి

- తన కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకున్న ఘనంగా బతుకమ్మ సంబరాలు
- బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక
- జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు : అనుమల్ల చంద్రమౌళి



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) కరీంనగర్ జిల్లా,కొత్తపల్లి (హ) మండల కేంద్రంలో సోమవారం ఘనంగా జరిగిన "సద్దుల బతుకమ్మ పండుగ" ఉత్సవాలలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు అనుమల్ల చంద్రమౌళి తన కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఊరేగింపులో పాల్గొని,మహిళలతో కలిసి వేడుకలో భాగస్వామ్యులై పండుగకు వైభవాన్ని చేకూర్చారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక, ప్రతి ఒక్కరూ ఈ పండుగలో భాగస్వామ్యం కావడం హర్షణీయం. గ్రామాల్లో ఐక్యత, సోదరభావాన్ని బతుకమ్మల ద్వారా మరింత పెంపొందించాలి" అని అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ విజయవంతం కావడానికి సహకరించిన స్థానిక మహిళా సంఘాలు, యువత,గ్రామ పెద్దలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొడిమ్యాల వివేకానంద నగర్‌లో సద్దుల ఘనంగా బతుకమ్మ సంబరాలు



కొడిమ్యాల (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గం,కొడిమ్యాల మండల కేంద్రంలోని వివేకానంద నగర్ కాలనీలో మహిళలు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా,ఉత్సాహంగా జరుపుకున్నారు. పట్టు వస్త్రాలు ధరించిన మహిళలు రంగురంగుల బతుకమ్మలను మోసుకొచ్చి సంప్రదాయ గీతాల నినాదాలతో ఆడి పాడారు. అనంతరం ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, సామాజిక సమైక్యతకు బాటలు వేస్తుందని పేర్కొన్నారు. పిల్లలు, యువతులు,వృద్ధులు అందరూ పాల్గొని సంబరాలను మరింత వైభవంగా మార్చారు.

## బోర్డులో ప్రత్యేక పూజలు అంతా శుభం కల్గాలి: సిఇవో



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో దసర సందర్భంగా హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో హాజరైన సిఇవో మధుకర్ నాయక్. హెల్త్ డిపార్ట్మెంట్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోర్డుకు వాస్తు దోషం ఉన్నదని తెలుసు అధికారులు. ఈశాన్యమూలలో ఉన్న హెల్త్ విభాగంలో దేవి శరన్నవరాత్రులు సందర్భంగా కాత్యాయని రూపంలో దర్శనం ఇస్తున్న అమ్మవారిని తలుచుకొని అధికారులు, వేదబ్రహ్మణులు సంకల్పాలతో (మంత్రోపదేశం) బోర్డు ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో మారిపోయింది. అనంతరం సిఇవో మధుకర్ నాయక్ కార్యాలయంలో గుమ్మడికాయ దిష్టి తీసి పసుపు కుంకుమ పూలు వేసి భగవంతునికి స్మరించుకున్నారు.

గత సంవత్సరం అన్ని శుభాలు, ఆనందంతో ముగిశాయి. ఈసారి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధి బాటలో మూడు రెట్లు పరుగులు పెట్టాలని జగన్మాతను అధికారులు ప్రత్యేకంగా కోరుకున్నారు. తర్వత అధికారులు,సిబ్బంది దసర ముందస్తు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్,కంటోన్మెంట్ చీఫ్ ఎకౌంట్స్ అధికారి రమణ, హెల్త్ ఇన్స్పెక్టర్ అమీత్, జూనియర్ అసిస్టెంట్లు రేవతి, అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణ కాంత్,నిత్యానంద్,రాజు అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు



బడంగ్ పేట్(ప్రశ్న న్యూస్) శరన్నవరాత్రులో భాగంగా బండగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని సాయిక్రిష్ణ ఎంక్లేవ్ ఆంజనేయ స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా గత తోమ్మిది రోజుల పాటు అమ్మవారిని ప్రత్యేక అలంకారాలతో అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తున్నామని ప్రముఖ వేధ పండితులు శ్రీరాంశర్మ తెలిపారు. మంగళవారం వారం నాడు అమ్మవారు దుర్గాదేవి అవతారంలో దర్శన మిచ్చారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న

# పాలమూరు గ్రిల్ రెస్టారెంట్

**పీర్జాదిగూడ లోని పాలమూరు గ్రిల్ రెస్టారెంట్ బిర్యానీలో స్టీల్ ముక్క**

**బిర్యాని తింటుండగా గొంతులో ఇరుక్కున్న స్టీల్ ముక్క**









మేడిపల్లి (ప్రశ్న న్యూస్) మేడిపల్లి మండలం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాలమూరు గ్రిల్ రెస్టారెంట్ కు బిర్యాని తినడానికి ఒక మహిళ వెళ్లారు, బిర్యాని తింటుండగా గొంతుకలో ఇరుక్కున్న స్టీల్ ముక్క ఇరగడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయమై యాజమాన్యాన్ని నిలదీయడంతో భేరసార్లు వచ్చిన రెస్టారెంట్ యాజమాన్యం. వివరాలకెళ్తే మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉప్పల్ నుండి వరంగల్ హైవే మేడిపల్లి మండలంలో పీర్జాదిగూడ పాలమూరు గ్రిల్ రెస్టారెంట్ కు సోమవారం రాత్రి 11.30 గంటలకు బిర్యాని తిందామని ఒక ఫ్యామిలీ రెస్టారెంట్ కి వెళ్లడం జరిగింది, బిర్యానీ ఆర్డర్ ఇచ్చుడం జరిగింది, బిర్యానీలో స్టీల్ ముక్క మహిళా గొంతులో ఇరుక్కుని నానా అవస్థలు పడుతూ తీస్తున్న సమయంలో గొంతులో స్టీల్ ముక్క తెగి నోటి నుంచి రక్తం రావడంతో ఆగ్రహం కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు దానితో వెంటనే మహిళను స్థానిక ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స నిమిత్తం కస్టమర్లు తరలించారు.

ఇంతలో పాలమూరు గ్రిల్ రెస్టారెంట్ మేనేజ్మెంట్ కస్టమర్ తో బెరసారాలకు దిగింది. ఈ ఒక్కసారి క్షమించండి మాది తప్పే అంటూ మీడియా ముందు ఒప్పుకున్న పాలమూరు గ్రిల్ మేనేజ్మెంట్ దయచేసి కాంప్రమైజ్ కండి హాస్పిటల్ కి సంబంధించిన ఎటువంటి పరిహారమైన మా మేనేజ్మెంట్ తరఫున మేము చూసుకుంటాం అంటూ కస్టమర్కు ఒప్పించడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికంగా కొంతమంది బడా నాయకుల అందదండాలతో పాలమూరు గ్రిల్స్ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. రెస్టారెంట్ పై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ కస్టమర్ల డిమాండ్ చేస్తున్నారు లేని పక్షంలో పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ ఎదుట న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం అంటూ తీవ్రంగా హెచ్చరించారు. ఇంత జరిగినా అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. మున్సిపల్ అధికారులకు రెస్టారెంట్ల యజమానులు ప్రతినెల మామూలు ఇవ్వడంతో తనిఖీలు పూర్తిగా మరిచిపోయారని తనిఖీలలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిని కూడా చూసి చూడనట్లు వదిలేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏ టిఫిన్ సెంటర్, కర్రీ పాయింట్, హెూటల్లో తినాలన్న ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని తినే పరిస్థితి నెలకొన్నది ఇదంతా కారణం ఫుడ్ ఇన్స్పెక్టర్ల నిర్లక్ష్యమే.

# ఎన్నికలు జరిగేనా.?

## - కోర్టు ఆదేశాలు కండిషన్స్ అప్లై - మరోసారి సీన్ రిపీట్ అవుతుందా




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు. ఏడాదిగా స్థానిక సమరం తెలంగాణలో హీటెక్కిస్తోంది. ఎప్పుడు రేపోమాపో ఎన్నికలన్నట్లుగానే డెవలప్మెంట్స్ కనిపిస్తూ వస్తున్నాయ్. కానీ ఈ సారి ఇంకా డిఫరెంట్ సినారియో ఉంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఓ వైపు రిజర్వేషన్ల పెంపు అంశం కోర్టులో పెండిరగ్లో ఉండగానే ఇటు తెలంగాణ ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. అక్టోబర్ 9వ తేదీన నోటిఫికేషన్..అదే రోజు నామినేషన్లు ప్రారంభమవుతాయని ఎస్ఈసీ తెలిపింది. అయితే ఇప్పటికే రిజర్వేషన్ల కోటా 50శాతం దాటడంపై హైకోర్టు హౌస్ మోషన్ పిటిషన్ దాఖల్కెంది. విచారణ జరిపిన హైకోర్టు తదుపరి విచారణను అక్టోబర్ 8కి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 8న కోర్టు ఇచ్చే ఆదేశాలే లోకల్ బాడీ ఎన్నికల ఉన్నట్లా లేనట్లా అనేది తేల్చనుంది.రిజర్వేషన్లపై జీవో రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు కావాలంటే ఎన్నికలను వాయిదా వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండిరగ్లో ఉన్నప్పుడు జీవో ఎలా ఇస్తారు.? 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదన్న విషయం తెలియదా.? అంటూ ప్రశ్నించింది కోర్టు. ఈ సందర్భంగా గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మూడు తీర్పులనూ హైకోర్టులో ప్రస్తావించారు పిటిషనర్ తరఫు న్యాయవాది.అయితే సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించిందన్న విషయాన్ని లేవనెత్తారు అడ్వకేట్ జనరల్. దీంతో అవసరమైతే మరో 2, 3నెలల సమయం కోరుతూ అఫిడవిట్ వేసుకోవాలని సలహా ఇచ్చింది కోర్టు. అలాగే నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని ఈసీని హైకోర్టు అడగగా ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ ఇస్తామని ఈసీ చెప్పింది. ఒకవేళ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా విచారిస్తామని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఈ క్రమంలో అక్టోబర్ 8న హైకోర్టు ఇచ్చే ఆదేశాల విరీదే లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణ ఆధారపడి ఉంటుంది. మహారాష్ట్ర ఎపిసోడ్ను గుర్తు చేస్తున్నారు లీగల్ ఎక్స్పర్ట్స్. మహారాష్ట్రలో అక్కడి ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో 50శాతం లిమిట్ను దాటి రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు వెళ్లింది. ఎన్నికలు అయిపోయాయి. స్థానిక ఎన్నికల కూడా ఫలితాలు వచ్చాయి. ఆ తర్వాత ఆరు నెలలకు కోర్టు విచారణ చేపట్టి ఎన్నికల్లో గెలిచిన వారి సభ్యత్వాలను కూడా రద్దు చేసింది. మళ్లీ రిజర్వేషన్ల కోటా 50శాతానికి లోబడి ఎన్నికలు పెట్టాలని ఆదేశించింది.న్యాయస్థానం ఆర్డర్స్ ప్రకారం మహారాష్ట్రలో మళ్లీ స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 50శాతం రిజర్వేషన్ దాటొద్దన్న నిబంధనను అతిక్రమించడానికి వీల్లేదు. ఈ క్రమంలో తెలంగాణలో కూడా స్థానిక ఎన్నికల్లో బీసీ కోటా ఇప్పట్లో సాధ్యం కాదన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే షెడ్యూల్ రిలీజ్ చేసింది కాబట్టి ఎన్నికలు ఆపొద్దు అనుకుంటే చట్టప్రకారం బీసీ రిజర్వేషన్లు ఇంప్లిమెంట్ కాకుండానే ఎలక్షన్స్ జరుగొచ్చు. ఒకవేళ బీసీ కోటా అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలంటే మాత్రం లోకల్ బాడీ పోల్స్ మరోసారి వాయిదా పడటం ఖాయమని అంటున్నారు లీగల్ ఎక్స్పర్ట్స్.మరోవైపు ఇప్పటికే గ్రామాల్లో స్థానిక అలజడి స్టార్ట్ అయింది. పోటీ చేసే అభ్యర్థులు ఆల్రెడీ ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. సరిగ్గా ఇదే టైమ్లో దసరా పండుగ కూడా వస్తుంది. దీంతో ఎన్నికల బరిలో నిలవాలనుకునే ఆశావహులు కూడా కోర్టు టెన్షన్ పెడుతోంది. ఎన్నికలు జరుగుతాయో..వాయిదా పడుతాయో తెల్వదు.ఎన్నికలు జరగవని ఖర్చు పెట్టుకుండా ఉంటే వెనకబడిపోయే పరిస్థితి. ఒకవేళ ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు దసరా సందర్భంగా యాటలు, లిక్కర్ బాటిల్స్ ఇస్తే ఖర్చు తడిసిమోపెడు అవడం ఖాయం. తీరా అంత ఖర్చు పెట్టి హంగామా చేశాక ఎన్నికలు వాయిదా పడితే పరిస్థితి ఏంటని లోకల్ లీడర్లు కూడా ఆందోళనలో ఉన్నారట. ఈ నేపథ్యంలో అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతుందో..? స్థానిక పోరు ఉన్నట్లా.? లేనట్లా.? అనేది వారం రోజులు వెయిట్ చేయాల్సిందే.

## నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ ఎన్నిక



నాచారం(ప్రశ్న న్యూస్) నాచారం ఓయూ (ఎలక్ట్రానిక్) ప్రెస్ క్లబ్ నూతన కమిటీ నీ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ సలహాదారులు నరసింహ రాజు, అధ్యక్షులు గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, ప్రధాన కార్యదర్శి కిరణ్, ఉపాధ్యక్షులు విశ్వం గౌడ్, పనింద్ర చారి, కోశాధికారి ఫిరోజ్, కార్యదర్శి జాఫర్ తో పాటు కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.

## చంద్రబాబు మాకు పెద్దన్న

### - ఐటీ రంగానికి ఆయన సేవలు అమోఘం




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసల వర్షం కురిపించారు. చంద్రబాబు తమకు 'పెద్దన్న' అని, దేశంలో ఐటీ రంగ సంస్కరణలకు ఆద్యుడు ఆయనేనని కొనియాడారు. మంగళవారం నాడు ఢిల్లీలో జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) సదస్సులో గోయల్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, ముఖ్యంగా ఐటీ రంగ అభివృద్ధికి చంద్రబాబు అందించిన సేవలు అమోఘం అని కితాబిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రతిష్ఠాత్మక సీఐఐ భాగస్వామ్య సదస్సును ఏడోసారి నిర్వహించబోతున్నామని, ఈసారి వేదికగా సుందర నగరం విశాఖపట్నాన్ని ఎంపిక చేశామని పీయూష్ గోయల్ వెల్లడించారు. "విశాఖపట్నం ఎంతో అందమైన నగరం. పరిశ్రమలు స్థాపించడానికి, పెట్టుబడులు పెట్టడానికి ఇది అత్యంత అనువైన ప్రదేశం" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సదస్సు కేవలం మనందరి ఉజ్వల భవిష్యత్తు కోసమే కాకుండా, దేశ ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా అమలు చేసిన జీఎస్టీ వంటి కీలక ఆర్థిక సంస్కరణలు విజయవంతం కావడం వెనుక చంద్రబాబు వంటి దార్శనికత ఉన్న నాయకుల ప్రోత్సాహం, సహకారం ఎంతో ఉందని గోయల్ గుర్తుచేశారు. వారి మార్గనిర్దేశంతోనే ఇలాంటి క్లిష్టమైన సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేయగలిగామని తెలిపారు. దుర్గాష్టమి పర్వదినాన్ని ప్రస్తావిస్తూ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ పండగ అని, అదే స్ఫూర్తితో దేశ ఆర్థిక వ్యవస్థను ఉన్నత శిఖరాలకు చేర్చాలనే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. విశాఖలో జరగబోయే ఈ భాగస్వామ్య సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్కు పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలివస్తాయని పీయూష్ గోయల్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు ఈ సదస్సు ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుందని ఆయన నొక్కి చెప్పారు. దేశంలోని పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు సీఐఐ సదస్సులు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని, విశాఖపట్నం వంటి నగరాల అభివృద్ధికి ఇవి మరింత ఊతమిస్తాయని ఆయన అన్నారు.

## 'తెలంగాణ తల్లి' ఫ్లైఓవర్ గా పేరు మారిన 'తెలుగు తల్లి' ఫ్లైఓవర్

### - కొత్త పేరుతో బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లోని కీలకమైన ఫ్లైఓవర్లలో ఒకటైన 'తెలుగు తల్లి' ఫ్లైఓవర్ పేరు మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫ్లైఓవర్ పేరును 'తెలంగాణ తల్లి' ఫ్లైఓవర్గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త పేరుతో కూడిన బోర్డును సైతం ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేయడంతో ఈ మార్పు అధికారికంగా అమల్లోకి వచ్చింది. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయం సమీపంలో ఈ ఫ్లైఓవర్ ఉంది. ఇప్పటివరకు 'తెలుగు తల్లి' ఫ్లైఓవర్గా అందరికీ సుపరిచితమైన ఈ ఫ్లైఓవర్ ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇకపై 'తెలంగాణ తల్లి' ఫ్లైఓవర్గా గుర్తింపు పొందనుంది. నగరంలోని ప్రధాన కూడళ్లను కలిపే ఈ మార్గంలో అధికారులు కొత్త పేరును సూచిస్తూ బోర్డును ఏర్పాటు చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588